తపాలాశాఖ ద్వారా భద్రాద్రి తలంబ్రాలు

మాడ్గుల, మార్చి 18, ప్రభాతవార్త:

భద్రాద్రి సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం తపాలాశాఖ ద్వారా తలంబ్రాలు నేరుగా ఇంటికి అందిస్తామని తపాలాశాఖ షాద్‌నగర్ సబ్‌డివిజన్ సహాయ పర్యవేక్షకులు చల్లా రవికుమార్ పేర్కొన్నారు. ఈనెల 31వ సాయంత్రం 5గంటలవరకు రూ.450 చెల్లించినవారికి అంతరాలయ అర్చన, పదిగ్రాములు, కల్యాణ తలంబ్రాలు, రెండు ముత్యాలు, కలకంద ప్రసాదం, అక్షి ంతలు, పసుపు, కుంకుమ, రూ.150 చెల్లిస్తే ముత్యాల తలంబ్రాలు అందిస్తామన్నారు. ఆసక్తిగల భక్తులు సమీపంలోని తపాలా కార్యాలయం, పోస్టుమ్యాన్‌కు నగదు అందించవచ్చన్నారు. షాద్‌నగర్ సబ్‌డివిజన్ వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చల్లా రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

అమరజీవి పొట్టి శ్రీరాములుకు భారతరత్న ఇవ్వాలి

-సామాజికవేత్త నీల రవీందర్

షాద్‌నగర్, మార్చి 18, ప్రభాతవార్త:

భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు మూలం అమరజీవి పొట్టి శ్రీరాములు అని సామాజికవేత్త నీల రవీందర్ తెలిపారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని పలుమార్లు జైలుకు వెళ్లారని తెలిపారు. గాంధీ స్ఫూర్తితో హరిజనులకు ఆలయప్రవేశం చేయించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. గాంధీ స్మారకనిధి సంచాలకులుగా మద్రాస్ రాష్ట్రమంతా పర్యటించేవారని, తద్వారా ఆయనకు ప్రజల సమస్యలు తెలిసేవని అన్నారు. ఇతరుల కోసం తన ప్రాణాన్ని ఫణంగా పెట్టి పోరాడేవాడే నాయకుడిగా నిలుస్తారని, పొట్టి శ్రీరాములు ఇందుకు నిదర్శనమని అన్నారు. చెన్నై రాయపేట రోడ్డులో గల బులుసు సాంబమూర్తి నివాసంలో నిరాహారదీక్ష ప్రారంభించారని, ఎంతో పట్టుదలతో దీక్షను కొనసాగించి చివరకు ప్రాణత్యాగం చేశారని తెలిపారు. అటువంటి మహనీయుడికి భారతరత్న ఇవ్వాలని ఆయన కోరారు.

10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు చేస్తున్నాం

-మండల విద్యాధికారి

-పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువుల నిషేధం
-ప్రతిరోజు పరీక్ష కేంద్రాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు
-పరీక్ష కేంద్రాల వద్ద 163 (144 సిఆర్‌పిసి) సెక్షన్ అమలు

బషీరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:

ఈనెల 21వ తేదినుండి జరగనున్న పదవతరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లుచేస్తున్నట్లు బషీరాబాద్ మండల విద్యాధికారి దూస రాములు పేర్కొన్నారు. మండలకేంద్రంలోని కేజిబివి,తెలంగాణ మోడల్ స్కూల్‌తోపాటు జిల్లా పరిషత్తు 11పాఠశాలలను కలిపి మండలవ్యాప్తంగా 439మంది విద్యార్థులు ఈసారి పదవతరగతి పరీక్షలు రాస్తున్నట్లు విద్యాధికారి తెలిపారు.వీరిలో బాలురు211 మంది కాగా,బాలికలు 288మంది ఉన్నారు. ఉష్ణోగ్రత పెరిగిపోవటంతో పరీక్ష కేంద్రాలవద్ద తాగు నీరు, తగిన ఏర్పాట్లుచేస్తున్నామన్నారు. పదవతరగతి పరీక్షలురాసే విద్యార్థులు తమచేతికి ఎలక్ట్రానిక్ వాచీలు ధరించవద్దన్నారు. పరీక్షసమయానికి అరగంటముందే పరీక్షాకేంద్రానికి చేరుకోవాలన్నారు. పరీక్షాకేంద్రంలో చీటీలు, కాపీరైటింగ్‌కు పాల్పడితే వారిని పరీక్షాకేంద్రం నుండి బయటకి పంపిస్తామన్నారు. పరీక్షాకేంద్రంలో ప్రతిరోజు ప్రత్యేక అధికారుల తనిఖీలు జరుగుతాయని విద్యార్థులు భయపడకుండా పరీక్షలు బాగారాయాలన్నారు. పరీక్షాకేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటుచేసి నిఘాపెట్టినట్లు పేర్కొన్నారు.

ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు పరీక్షాకేంద్రాల్లో విధులు నిర్వహించే ఇన్విజిలేటర్లు,తనిఖీలు నిర్వహించే ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారులకు సైతం మొబైల్స్, ఎలక్ట్రానిక్‌వస్తువులను పరీక్షాకేంద్రాల్లోకి అనుమతించబోమని విద్యాధికారి తెలిపారు.

బషీరాబాద్ ఎస్ఐ: బషీరాబాద్ మండలకేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, బాలుర పాఠశాలలో జరిగే పదవతరగతి పరీక్షలకు భారీబందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు. పరీక్షాకేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బియన్‌ఎస్ 163 (144 సెక్షన్) సెక్షన్ అమలు చేస్తున్నామన్నారు. పరీక్షాకేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ దుకాణాలకు నోటిసులు జారీచేసి పరీక్షసమయం వరకు దుకాణాలు మూయిస్తామన్నారు.ఇందుకు దుకాణదారులు,ప్రజలు సహకరించాలని కోరారు. పరీక్షలు రాయబోయే విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఎస్ఐ పేర్కొన్నారు.

పరీక్షలపై సతమతమవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు: ఈసారైనా విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధిస్తారో లేదో అనేసందేహంలో విద్యార్థులతల్లిదండ్రులు సతమతమవుతున్నారు. పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు లేకపోవటంతో గతసంవత్సరం సరైన విద్యాబోధన జరగక బషీరాబాద్‌మండలంలో పదవతరగతి విద్యార్థులు ఆశించినఫలితాలు సాధించలేకపోయారన్న విమర్శలు లేకపోలేవు. ఇప్పటికైనా విద్యార్థులు మంచిగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

బిసి రిజర్వేషన్, ఎస్సీవర్గీకరణ బిల్లు ఆమోదం

-మిఠాయిలు తినిపించుకున్న మండలి సభ్యులు



మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మిఠాయితినిపిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 18, ప్రభాతవార్త:

శాసనమండలిలో చారిత్రాత్మకమైన బిసిరిజర్వేషన్‌బిల్లు, ఎస్సీ వర్గీకరణబిల్లు ఆమోదంపొందాయి. ఈనేపథ్యంలో రాష్ట్రమంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదరం రాజనర్సింహాకు మండలిసభ్యులు మిఠాయిలు తినిపించి, శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ చీఫ్‌విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి. టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌లతోపాటు ఎమ్మెల్సీలు బలుమూరి వెంకట్, ప్రభాకర్, పార్టీలకతీతంగా ఎమ్మెల్సీలు మహేందర్‌రెడ్డి నేతృత్వంలో మిఠాయిలుతినిపించి శుభాకాంక్షలు తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో దేశంలోనే తొలిసారిగా బిసిరిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లు తెలంగాణలోని బడుగు,బలహీనవర్గాల సమాజానికి హితోధికంగా తోడ్పడుతుందని మహేందర్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

దళితులకు యూనిట్లు, సబ్సిడీలు ఇవ్వకపోవటం బాధాకరం

-జాతీయ ఎస్సీకమిషన్ మెంబర్ వడ్డెపల్లి రాంచందర్

విలేకరులతో మాట్లాడుతున్న జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డెపల్లి రాంచందర్, పాల్గొన్న మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా బిజెపి అర్బన్ అధ్యక్షులు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, తదితరులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 18, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం 46నెలల నుంచి దళితులకు పరిశ్రమల యూనిట్స్‌కు సంబంధించి సబ్సిడీల (నిధులు)ను ఇవ్వకపోవటం బాధాకరమని, గతంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దళితులు ప్రయోజనాలు పొందకుండా మంజూరు ఉన్న సబ్సిడీలు ఇప్పటివరకు ఇవ్వకుండాకాలయాపనచేస్తూ,బ్యాంకుల్లోనూ దళితులనుఇబ్బందులుపెట్టేవిధంగా వ్యవహరించటం సరికాదని, అధికారులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని, చట్టపరంగా కమిషన్ తగుచర్యలు తీసుకుంటుందని తీవ్రంగా పరిగణిస్తుందని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్ స్పష్టం చేశారు. మంగళవారం మేడ్చల్‌జిల్లా కలెక్టరేట్‌లో ఎస్సీలకు సంక్షేమ పథకాలు, సేవలు పొందటం పలు అంశాలపై జిల్లాస్థాయిలో సమీక్షాసమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం మేడ్చల్ జిల్లాకలెక్టరేట్‌వద్ద విలేకరులతో జాతీయ ఎస్సీకమిషన్‌మెంబర్ వడ్డెపల్లి రాంచందర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎస్సీ,ఎస్టీల శ్రేయస్సు కోసం పలు నిర్ణయాలు తీసుకుని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీలకు సంబంధించి సంక్షేమ పథకాలు,దళితులకు అందుతున్నసేవలు పలు విషయాలపై సమీక్షించటానికి జిల్లాస్థాయి సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించటంతో మేడ్చల్ కలెక్టరేట్‌లో ఎస్సీలకు సంబంధించి సమీక్షించినట్లు తెలిపారు. దీనిలో ఆయనతో పాటు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా బిజెపి అర్బన్ ఇన్‌చార్జి అధ్యక్షులు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి కూడా పాల్గొన్నారు.

రంజాన్ ఇఫ్తార్ విందుకు రూ.లక్ష మంజూరు

ఘట్‌కేసర్, మార్చి 18, ప్రభాతవార్త:

రంజాన్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చేందుకు లక్ష రుపాయలు మంజూరు చేసిందని టీపీసీసీ ఉపాధ్యక్షులు-మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో దీక్షలు కొనసాగిస్తున్న ముస్లిం సోదరుల కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకొని లక్ష రుపాయలను ఇఫ్తార్ నిర్వహణ కోసం మస్జీదు కమిటీకి కేటాయించారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ద్వారా మస్జీదు కమిటీ నిర్వహకులు లక్ష రుపాయల చెక్కును తీసుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, మాజీ సర్పంచ్ అబ్బుసాని యాదగిరియాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎంఎ.ఫారూఖ్, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ కార్యదర్శి ఎంఎ.రహమాన్, అబ్దుల్‌ఖయ్యూమ్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రఫీయుద్దిన్, మామిళ్ల రమేశ తదితరులు పాల్గొన్నారు.

ఫోర్త్ సిటీకి పెరుగుతున్న ఆదరణ

-తమ గ్రామాలను కలపాలంటూ ప్రజల డిమాండ్
-మహేశ్వరంలో అఖిలపక్షం సమావేశం

రంగారెడ్డి అర్బన్, మార్చి 18, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మించాలన్న ఫోర్త్ సిటీకి ఆదరణ రోజురోజుకు పెరుగుతుంది. తమ గ్రామాలను నూతనపట్నంలో కలపాలంటున్న డిమాండ్ పెరుగుతుంది. మహేశ్వరంలో మంగళవారం అఖిలపక్షం సమావేశం నిర్వహించారు. ఫోర్త్‌సిటీలో కలపకుంటే తమ కార్యాచరణ ప్రకటిస్తామంటున్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆదర్శమైన నగరంగా రూపొందించింది. పరిమితమైన విస్తీర్ణంలో అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్నట్లు స్పష్టమవుతున్నది. ఆ అభివృద్ధి ప్రత్యేక బోర్డుతో సాధ్యమవుతుందని ఎఫ్‌సిడిఏ (ఫోర్త్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ)ని ఏర్పాటు చేసింది. ఈబోర్డుకు చైర్మన్‌గా ముఖ్యమంత్రి, వైస్‌చైర్మన్‌గా మున్సిపల్ శాఖ, ఇండస్ట్రియల్ శాఖకు సంబంధించిన మంత్రులు, సభ్యులుగా చీఫ్‌సెక్రటరీ, ఫైనాన్స్, ఇండస్ట్రియల్ స్పెషల్ చీఫ్‌సెక్రటరీలు, మున్సిపల్, ఈఎఫ్‌ఎస్‌టిశాఖకు సంబంధించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ, హెచ్‌ఎండిఏ కమిషనర్, టిజిఐసి వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్లు, రంగారెడ్డి కలెక్టర్ డిటిసిపి హైదరాబాద్ అధికారులు, మెంబర్ కన్వీనర్‌గా ఎఫ్‌సిడిఏ కమిషనర్‌తో కలిపి 12మందితో ఫ్యూచర్‌సిటి డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈఫ్యూచర్‌సిటీతో ప్రాంతాలన్నీ అభివృద్ధి చెందుతాయని సమీపప్రాంతాల్లోని ప్రజలు నమ్ముతున్నట్లు తెలుస్తున్నది. ఫ్యూచర్‌సిటీకి దగ్గర ఉన్న కొన్ని గ్రామాలను అందులో కలపకపోవడంపై స్థానిక ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు సమర్పించి తమగ్రామాలనుకూడా చేర్చాలని కోరుతున్నారు. ఈ గ్రామాలను చేర్చుతారా? లేదా ? అనేది ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. కానీ ప్రస్తుతం ప్రకటించిన గ్రామాల పరిధికి పరిమితమై అభివృద్ధి చేయనున్నట్లు తెలుస్తోంది.

రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన ఫ్యూచర్‌సిటీ ఏరియా 765.28 చదరపు కిమీ ఉండనున్నట్లు ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఏరియా అంతా రంగారెడ్డిజిల్లాలోనే ఉంది. ఫ్యూచర్‌సిటీకి నాలుగు దిక్కుల హద్దులను నిర్ణయించుకున్నారు. తూర్పున నాగార్జున సాగర్ రహదారి, పడమర శ్రీశైలం రహదారి, ఉత్తరంవైపు ఔటర్‌రింగురోడ్డు, దక్షిణం వైపు రీజినల్‌రింగ్ రోడ్లను హద్దులుగా ప్రభుత్వం నిర్ణయించింది. రంగారెడ్డిజిల్లాలోని ఏడు మండలాలైన కందుకూరు,మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, కడ్తాల్,అమన్‌గల్‌లోని 56 గ్రామాలను కలిపి ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీగా నామకరణంచేశారు. ఇప్పటికే హెచ్ ఎండిఏ పరిధిలోనున్న 36 గ్రామాలను తొలగించి ఫ్యూచర్‌సిటీలో కలుపుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్వర్వులు కందుకూర్, కడ్తాల్, ఆమన్‌గల్లు, యాచారం, మహేశ్వరం మండలాల పరిధిలోని కొన్నిగ్రామాలను ఫ్యూచర్‌సిటీలో కలపాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే ఆయా గ్రామాలప్రజలు కలిసి స్థానిక ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వడం, అధికారులకు విన్నవించారు. ఈవినతిపత్రాల ఆధారంగా ప్రభుత్వానికి నివేదికలు పంపించారు. కానీ ప్రభుత్వం సరిహద్దుల ఆధారంగానే ఫ్యూచర్‌సిటీకి వ్యూహరచన చేసినట్లు తెలుస్తున్నది. ఎందుకంటే డిమాండ్లకు అనుగుణంగా గ్రామాలను ఫ్యూచర్‌సిటీలో చేర్చుకుంటూపోతే అర్థముండదనే ఉద్దేశంతో పరిమితమైన పని చేస్తున్నట్లు కనిపిస్తున్నది. ఫ్యూచర్‌సిటీ రోల్ మోడల్‌గా ఉండాలి. ప్రస్తుతసిటీల్లో ఇష్టమున్నట్లునిర్మాణాలు, కంపెనీలుపెట్టినట్లుగా కాకుండా నిబంధనలకులోబడి అధికారులు, ప్రజలు పని చేయాల్సి ఉంటుంది. ఎట్టిపరిస్థితిలో ఎవరి ప్రలోభాలకులొంగకుండా అధికారులు ఇచ్చే అనుమతులు, నిర్మాణాలు చేపట్టే వ్యాపారులు నిబంధనలు ఉల్లంఘించకుండా కట్టుదిట్టమైన అంక్షలతో ఫ్యూచర్‌సిటీని అభివృద్ధికి ప్రభుత్వం నడుంబిగించినట్లు స్పష్టమైపోతున్నది. గ్రామాలను చేర్చేఉద్దేశం ప్రభుత్వానికి లేదని అర్థమవుతుంది.

ఫ్యూచర్‌సిటీలోని గ్రామాలు ఇవే...

మండలంగ్రామాలు ఆమన్‌గల్, కోనాపూర్, రామంతల,ఇబ్రహీంపట్నం,కంప్పాపహాడ్,పోచారం, రామ్‌రెడ్డిగూడ,తూలెకలాన్,తుర్కగూడ,వెలిమినేడు,ఎర్రకుంట,తడ్లకాక్వడ్తాల్,చరికొండపట్టికల్వకుర్తి,చెరుకొండపట్టిపడకల్,ఎక్రాజ్‌గూడ,కడ్తాల్, కర్కలపహాడ్,ముద్విన్,కందుకూర్,దాసర్లపల్లి,అన్నోజిగూడ, దెబ్బడగూడ,గూడూర్, గుమ్మడవెల్లి, కందుకూరు,కొత్తూర్,గఫూర్‌నగర్,లేమూర్,మాదాపూర్,మీర్ఖాన్పేట్,మహ్మద్‌నగర్,ముచ్చర్ల,పంజాగూడ,రాచులూర్,సర్వరావులపల్లె, తిమ్మాయిపల్లి, తిమ్మాపూర్,మహేశ్వరం మోహబ్బతినగర్, తుమ్మలూర్,మంచాలఆగపల్లి,నోముల,మల్లికార్జునగూడ, చౌదరిపల్లి, గున్‌గల్,కొత్తపల్లి, కుర్మిద్ద, మెడిపల్లి, మల్కాజిగూడ,మొగులవంపు,నక్కర్త,నానక్‌నగర్, నందివనపర్తి, నజ్జిక్‌సింగ్,తక్కెళ్లపల్లి, తాడిపర్తి, తులెకుర్తు,యాచారం,చింతపట్ల,నల్లవెల్లి గ్రామాలతో ఫోర్త్‌సిటీ నిర్మాణం చేపట్టనున్నారు.

నాయకులతో జిల్లా అదనపు కలెక్టర్ సమావేశం

మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

కొడంగల్ రూరల్, మార్చి 18, ప్రభాతవార్త:

జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఓటరుజాబితా సవరణపై రాజకీయ నాయకులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ 18సంవత్సరాలునిండిన అర్హులైనవారు ఓటరుగా నమోదుచేసుకోవడం, ఓటరుజాబితాలో మృతిచెందినవారి పేర్లతొలగింపు, పూర్తిస్థాయిలో గ్రామాలను వదిలిపెట్టి వెళ్లిపోయిన వారి పేర్ల తొలగింపుపై సమీక్షించారు. ఓటరుజాబితా సవరణ నిరంతరప్రక్రియ అని ప్రజలకు అవగాహనకల్పించాలన్నారు.రాజకీయపార్టీలు బూత్‌లవారీగాబిఎల్‌ఏలను నియమించుకోవాలనితెలిపారు. సమావేశంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, కొడంగల్ నియోజకవర్గంలోని బొంరాస్‌పేట్,దౌల్తాబాద్,దుద్యాల,కోస్గి,మద్దూర్,కొత్తపల్లి,గుండుమాల్ మండలతహసీల్దార్‌లు, రాజకీయపార్టీలనాయకులు ఉన్నారు.

కలెక్టరేట్‌వద్ద రెండోరోజు అంగన్‌వాడీల ధర్నా

పోలీస్‌స్టేషన్‌కు సిఐటియు నాయకులను తరలించి అరెస్ట్‌చేసిన దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 18, ప్రభాతవార్త:

అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ రెండోరోజున కలెక్టరేట్‌వద్ద ధర్నా నిర్వహించారు. మంగళవారం మేడ్చల్‌జిల్లా కలెక్టరేట్‌వద్ద రెండవరోజు నిర్వహించిన అంగన్‌వాడీటీచర్ల,హెల్పర్లధర్నా, వంటావార్పు, కలెక్టరేట్‌ముట్టడికి యత్నం, అడ్డుకున్న పోలీసులు..అరెస్ట్‌ల పర్వం కొంతసేపు ఉద్రిక్తతపరిస్థితికి చేరింది. కలెక్టరేట్ వద్ద భారీ ఎత్తున పోలీసు బందోబస్తును ఏర్పాటుచేశారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు యూనియన్, సిఐటియు పిలుపుమేరకు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చినహామీలు నిర్వీర్యం అవుతున్నాయని వారు ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వం స్పందించకుంటే మాత్రం పోరాటాలను మరింత ఉధృతంచేస్తామని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. కొంతసేపు ఉద్రిక్తతపరిస్థితికిచేరింది. కొంతమంది నాయకులను, అంగన్‌వాడీటీచర్లను అరెస్ట్‌చేశారు. అంతకుముందు జిల్లాకలెక్టర్ గౌతమ్‌కు అంగన్‌వాడీటీచర్లు మెమొరాండం అందజేశారు. ధర్నాలో సిఐటియు జిల్లా నాయకులు ఏ.అశోక్, చంద్రశేఖర్, ఎం.కిష్టప్ప, ఉన్నికృష్ణ, శ్రీనివాస్,అంగన్‌వాడీటీచర్లు, హెల్పర్లు,సిఐటియుయూనియన్లనాయకులు విజయలక్ష్మి,జి.సునిత,శోభారాణి, శివరాణి,శైలజ,రమాదేవి,భాగ్య,భాగ్యరేఖ,టీచర్లు,హెల్పర్లు పాల్గొన్నారు.

ఎస్సీలు ఆర్థికప్రయోజనాలు పొందేవిధంగా అవగాహన

-ఎస్సీ జాతీయకమిషన్ మెంబర్ రాంచందర్

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీల జాతీయకమిషన్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్, పాల్గొన్న కేంద్రడైరక్టర్ సునీల్‌కుమార్, జిల్లా కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 18, ప్రభాతవార్త:

కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు అందించేపథకాలను ఉపయోగించుకుని ఎస్సీవర్గప్రజలు సమాజంలో మెరుగైనజీవనప్రమాణాలుపెంపొందించుకునేందుకు ఆర్థికప్రయోజనం పొందేవిధంగా అవగాహన కల్పించాలని షెడ్యూల్డ్‌కులాల జాతీయ కమిషన్ మెంబర్ వడ్డెపల్లి రాంచందర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు విచ్చేసిన ఎస్సీ జాతీయకమిషన్ మెంబర్ వడ్డెపల్లి రాంచందర్‌కు, డైరక్టర్ జి. సునీల్‌కుమార్‌కు జిల్లా కలెక్టర్ గౌతమ్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఆతరువాత జరిగిన జిల్లా ఎస్సీ సమీక్షా సమావేశంలో షెడ్యూల్డ్ కులాలకు హక్కుల పరిరక్షణ, చట్టం, ఎస్సీలు నిరాదరణకు గురైన సందర్భంలో అనుసరించాల్సిన విధివిధానాలు, బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం కోసం రూపొందించిన చట్టాల అమలుతీరును కమిషన్‌మెంబర్ శాఖలవారీగాసమీక్షించారు. ఈసందర్భంగా ఎస్సీ జాతీయకమిషన్ మెంబర్ వడ్డెపల్లి రాంచందర్‌మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడీ, వడ్డీలేని రుణాల పథకాలు ఎస్సీ వర్గాలకు అందేలా ప్రజలలో అవగాహన కల్పించేవిధంగా ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళలకు ప్రభుత్వం ఎక్కువ సబ్సిడీ రుణాల గురించి ఎస్సీ మహిళలకు అవగాహన కల్పించి పారదర్శకత పాటిస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. పరిశ్రమలశాఖ ద్వారా స్వయం ఉపాధికై చిన్నకుటీరపరిశ్రమలు ఔత్సాహికయువతను ప్రేరేపించాలని సభ్యులు సూచించారు. ఎస్సీ,ఎస్టీ రెసిడెన్షియల్ హాస్టల్స్‌లో విద్యార్థులకు మెనూచార్ట్ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నారా అని సభ్యులు అడిగి తెలుసుకున్నారు. సభ్యులు ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు అందించే పోస్టుమ్యాట్రిక్ స్కాలర్‌షిప్స్‌ద్వారా జిల్లాల్లో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారని జిల్లా అభివృద్ధి అధికారి వినోద్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మెడిసిన్ ఇంజనీరింగ్ విద్యార్థులకు అందించేస్కాలర్‌షిప్స్ ఆలస్యమైనట్లు అయితే విద్యార్థులకు అడ్మిషన్లలో ఇబ్బంది కలుగకుండా కాలేజీల యాజమాన్యాలకు స్కాలర్‌షిప్స్‌ను అందజేస్తామని లిఖితపూర్వకంగా లేఖలను అందజేయాలని ఆయనకు సూచించారు. కేంద్రప్రభుత్వం అందించే పథకాలపై ప్రజలలో అవగాహనలేకుండా పోతుందని ఈపథకాలపై ప్రజల్లో అవగాహనకల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని మెంబర్ సూచించారు. క్రమంతప్పకుండా బ్యాంకర్లు సమావేశాలు నిర్వహించి లబ్దిదారులకు రుణాలు అందించేవిధంగా లీడ్‌బ్యాంకు మేనేజర్ చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో కులధృవీకరణ సర్టిఫికెట్స్ లేనందువల్ల జాప్యం జరగకుండా సంబంధిత తహసీల్దార్ ధృవీకరణ పత్రాలను త్వరితగతిన అందించాలని సూచించారు. అట్రాసిటీ కేసుల్లో ఎఫ్‌ఐఆర్ బుక్‌చేసి బాధితులకు అందించే ఆర్థికసహాయాన్ని వెంటనే అందించి వారికి న్యాయంజరిగేలా చూడాలని పోలీసు అధికారులను సూచించారు. ఎక్సైజ్‌శాఖద్వారా మద్యం దుకాణాలు ఎస్సీ వర్గాలకు కేటాయించినవాటిని ఎస్సీలకు మాత్రమే అందించాలని ఇతరులకు అమ్ముకోకుండా ఎస్సీలే ఉండేలా చూడాలని సంబంధితఅధికారికి సూచించారు.అంతకుముందు జిల్లాలో అమలు అవుతున్నపథకాలలో ఎస్సీలకు అందించే వివరాలశాతాలను, జాబితాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ వివరించారు. ముందుగా కమిషన్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్ పోలీసుల నుంచి వందనం స్వీకరించారు. అనంతరం రాచకొండ సిపి సుధీర్‌బాబు, మేడ్చల్ డిసిపి కోటి రెడ్డి, మల్కాజ్‌గిరి డిసిపి పద్మజారెడ్డి, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, ఆర్డీఓలు శ్యాంప్రకాశ్, ఉపేందర్‌రెడ్డి, పోలీసుశాఖ, వివిధశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ కేసులో ఇద్దరు నిందితులకు రిమాండ్

-పరారీలో మరో ఇద్దరు దొంగలు..3 బైకులు స్వాధీనం

ఆలయం చోరీ కేసులో నిందితులు నవీన్, సలీమ్

ఘట్‌కేసర్, మార్చి 18, ప్రభాతవార్త:

దుర్గమ్మగుడిలో చోరీకి పాల్పడిన నలుగురు నిందితుల్లో ఇద్దరిని అరెస్ట్ చేసి సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ ఎస్ఐ బి.శ్రీకాంత్ తెలిపారు. గత నెల 26న ఘట్‌కేసర్ మున్సిపల్ మర్రిపల్లిగూడలోని దుర్గమ్మ గుడిలో దొంగతనం జరిగి హుండీని ఎత్తుకుపోయారని ఘట్‌కేసర్ పోలీసులకు స్థానికుడై

ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాలి

మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

9వ రోజుకు చేరుకున్న రిలే నిరాహా దీక్షలు

రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

షాద్‌నగర్, ప్రభాతవార్త, (మార్చి 18) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకారం భర్తీ చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగాలన్నీ ఎస్సీ వర్గీకరణ ప్రకారమే నియామకాలు చేయాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ్మ మాదిగ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎస్సీ వర్గీకరణ కోసం చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారంతో 9వ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ్మ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాల భర్తీ జరిగితే మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగ రంగాల్లో న్యాయం చేయడం సీఎం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత అని అన్నారు. మందకృష్ణ మాదిగ లేకుండా ఎస్సీ వర్గీకరణ ఉద్యమం లేదని అన్నారు. కేవలం మాదిగల కోసమే కాకుండా అన్ని ఎస్సీ కులాలకు న్యాయం జరగాలనే వర్గీకరణ పోరాటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బొబ్బిలి పాండు మాదిగ, నాగభూషణం మాదిగ, ఎర్రోళ్ల సురేష్ మాదిగ, మహేందర్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ, కర్రోళ్ల శివ మాదిగ, యాదగిరి, చందు, శ్రీను, హరీష్, కృష్ణ, డోల రాజు, ఽ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి

తలకొండపల్లి మార్చి18 ప్రభాతవార్త ..

తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఈ కార్యక్రమంలో పాల్గొన్న ..బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దిలి. శ్రీనివాస్ యాదవ్.. ఈ సందర్భం దీదిగా వారు మాట్లాడుతూ విదార్థులు ఉన్నత లక్ష్యాలను అలవర్చుకోవాలి గొప్ప విజయాలను సాధించి తల్లిదండ్రులకు గ్రామానికి మంచిపేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోజడ్పీమాజీకోఆప్షన్‌మూజీబూర్ రహేమాన్,మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస మూర్తి, అంబాజి,మార్కెట్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి,మాజీ ఉప్ప సర్పంచ్ అజిజ్,రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్,నాయకులు శేఖర్ రెడ్డి,అశోక్ ,పాఠశాల ప్రదానోపాధ్యులు నసీం సుల్తాన్ ,కేశవులు, శేఖర్,ఆదర్శ రావు,పరమేశ్వర,కల్పన,చంద్రకళ,ఆసియా, ఉమామహేశ్వర, రిటైడ్ బిబీలీ శ్యామ్ సుందర్ రావు,బీలీ అంజయ్య విద్యార్థులుపాల్గొన్నారు.

ఎఎంసి డైరక్టర్‌గా నియమితులైన యాస్కి విమలమ్మనాగేశ్‌గౌడ్

భార్యకు ఆ డైరక్టర్ పదవి కేటాయింపు..చైర్మన్ బి.నర్సింలుయాదవ్

పొన్నాల్ గ్రామానికి చెందిన మేడ్చల్ ఎఎంసి డైరక్టర్‌గా యాస్కి విమలమ్మనాగేశ్‌గౌడ్‌ను నియమించగ భర్త డైరక్టర్‌గా పనిచేసిన నాగేశ్‌గౌడ్‌కు నివాళులు అర్పించిన మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, తదితరుల దృశ్యం

శామీర్‌పేట, మార్చి 18, ప్రభాతవార్త: మేడ్చల్ ఎఎంసి డైరక్టర్‌గా పనిచేసిన యాస్కి నాగేశ్ గౌడ్ గత కొన్ని నెలల కిందట గుండెపోటుతో మృతి చెందటంతో ఆయ న పదవిని అతని భార్య యాస్కి విమలమ్మ నాగేశ్ గౌడ్‌కు ఇవ్వటం పట్ల పలువురు అభినంద నలు తెలిపారు. మంగళవారం శామీర్ ఎట మండలంలోని పొన్నాల్ గ్రామాన్ని మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్ సందర్శించి స్వర్గీయ వై.నాగేశ్‌గౌడ్ నివాసాన్ని సందర్శించి నివాళులు అర్పించి ఆయన పదవిని నాగేశ్‌గౌడ్ భార్య యాస్కి విమలమ్మకు డైరక్టర్ పదవిలో నియమించటం జరిగిందని దీనికి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ కృషి చేశారని ఆయనకు దన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునిగా ఉంటూ వై.నాగేశ్వర్‌గౌడ్ పార్టీకి సేవలు అందించినందుకు ఆయనకు మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ పదవి ఇవ్వటం కొన్ని నెలల్లోనే గుండెపోటు వచ్చి మృతిచెందటం భాదాకరమని, ఆ పదవిని ఆయన ఆత్మశాంతి కొరకు అతని భార్య యాస్కి విమలమ్మకు డైరక్టర్ పదవిని కేటాయించటం పట్ల వారి కుటుంబ సభ్యులు, పలువురు కాంగ్రెస్ శ్రేణులు వారికి దన్యవాదాలు తెలియజేశారు. చైర్మన్ బి.నర్సింలుయాదవ్ డైరక్టర్లు పాల్గొన్నారు.

రియల్‌ఎస్టేట్ రివర్స్ గేర్ .. ఇన్వెస్టర్లకు భారీ లాస్!

విలువైన భూములను తాకట్టుపెట్టి అప్పులు చేశారు

అధికమవుతున్న ఫైనాన్స్‌కంపెనీల వేధింపులు

నవాబుపేట, మార్చి 18, ప్రభాతవార్త: మండలంలో అన్నిరకాల వ్యాపారాలు మందగమనంలో కొనసాగుతు న్నాయి. అందుకు ప్రధానకారణం ఆర్థిక సంక్షోభమేనని పరిశీలకులు భావిస్తున్నారు. మండలంలో రియల్ ఎస్టేట్‌రంగం పూర్తిగా దివాలాతీసిందని ఈ నేపథ్యం లోనే ఆర్థికపరమైన ఇబ్బందులు వ్యాపారాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని వారంటున్నారు. 2001 నుండి మండలంలో రియల్‌ఎస్టేట్ ప్రారంభమైన తరుణంలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. వేలల్లో ఉన్న ధర అమాంతం లక్షల్లోకి మారింది. కొన్ని సంవత్సరాల అనంతరం ప్రధానరోడ్ల ప్రక్కన భూముల ధర కోట్లలోకి మారింది. దీంతో రియల్ రంగం దేదీప్యమానంగా కొనసాగింది. రోజుకు 20 నుండి 30 రిజిస్ట్రేషన్లు నిర్వహించారు. దీంతో అన్నిరంగాలపై దీని ప్రభావం చూపడంతో భూములు ఉన్న వారు కొంత విక్రయించి ప్రధానమైన అవసరాలను తీర్చుకున్నారు. కొందరు ఇళ్ళునిర్మాణాలు చేసుకున్నారు. మాదిరెడ్డిపల్లి, ఎల్లకొండ, పులుమామిడి తదితర గ్రామాల్లో వెంచర్లు సహితం వెలిశాయి. దీంతో ఈ గ్రామాల్లో రియల్‌ఎస్టేట్ పుంజుకోవడంతో ఆర్థికపరమైన పరిపుష్టి ఏర్పడింది. ప్రజల వ్యవహార శైలికూడా మారింది. సైకిల్ మోటార్లు, కార్లు కొనుగోలు చేశారు. తమ పిల్లలను ప్రయివేట్ బడుల్లో చేర్పించారు. ఈ సదవకాశాన్ని ఆయా ప్రయివేట్ యాజమాన్యాలు సద్వినియోగం చేసుకున్నాయి. విద్యార్థులు అధికసంఖ్యలో చేరడానికి పాఠశాల బస్సులను గ్రామాల వరకు విస్తరించారు. దీంతో విద్యార్థులకు రవాణాసౌకర్యం అందుబాటులోకి రావడంతో పాఠశాల యాజమాన్యాల యత్నం ఫలించి అధికసంఖ్యలో విద్యార్థులు చేరారు. దీంతో గ్రామాల్లో నగరాలను తలపించేవిధంగా విద్యార్థుల వేషభాషలు మారాయి. ప్రస్తుత పరిస్థితులు కొంత ఇబ్బందికరంగా మారాయి. రియల్ ఎస్టేట్ దివాలా తీయడంతో డబ్బు చెలామణి కొంత మందగించడంతో ఫీజులు కట్టలేక ఇబ్బందిపడుతున్న వైనం కొనసాగుతున్నదని చెప్పవచ్చు. చిన్నపాటి శుభకార్యలను గతంలో అంగరంగవైభవంగా నిర్వహించారు. విచ్చలవిడిగా డబ్బులు ఖర్చుచేశారు. నేడు బిక్కమొహం వేశారు. ఈ విధంగా ప్రతి వ్యాపారరంగంపై రియల్‌ఎస్టేట్ ప్రభావం కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నది. అయితే ఈ పరిస్థితులు డబ్బులు నిలువ ఉన్నవారికి సువర్ణావకాశంగామారింది. అప్పు ఇవ్వాలంటే స్థిరాస్తిని తాకట్టుపెట్టుకుని అధిక వడ్డీకి డబ్బులు ఇస్తున్నారు. విలువైన భూములను కొరగాని విలువకట్టి ఏకంగా రిజిస్ట్రేషను చేసుకుని కొంతవ్యవధిని నిర్ణయించుకుని అప్పులు ఇచ్చే వ్యాపారం జోరుగా కొనసాగుతున్నది. రియల్ ఎస్టేట్ పరిస్థితి ఈలాగే కొనసాగితే నిర్దేశించిన గడువు ముగిస్తే విలువైన భూములు రిజిస్ట్రేషన్లు చేయించిన వారి పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారుతోంది.ఇప్పటికే ఇలాంటి బాధితుల సంఖ్య మండలంలో రోజురోజుకు పెరుగుతోంది. రోజులు గడుస్తున్నకొద్దీ పరిస్థితి ఇలాగే ఉంటే ఈసంఖ్య మరింత పెరగనుంది. రియల్ ఎస్టేట్‌పై ఆధారపడి పలువురు ఆయా ఫైనాన్స్‌ల నుండి వాహనాలు కొనుగోలు చేశారు. వాటి ఈఎంఐలు చెల్లించలేకనానా తంటాలు పడుతున్నారు. అయినప్పటికీ కొందరు ఈఎంఐలు చెల్లించలేక పోవడంతో వాహనాలను వదిలేస్తున్న పరిస్థితి కొనసాగుతున్నది. తీసుకున్న అప్పులు తీర్చే మార్గం లేక దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. చివరకు ఎలాంటి విపత్కర పరిస్థితులకు దారి తీస్తుందోనని పులువురు ఆందోళన చెందుతున్నారు. అక్కడక్కడ వేధింపులు తట్టుకోలేక తనువు చాలిస్తున్న ఘటనలు కూడా చోటుచేసుకుంటున్న పరిస్థితులు మరింతగా ఇబ్బందిగా భయాందోళన కలిగించేవిగా ఉన్నాయి. రియల్ ఎస్టేట్ పుంజుకుంటే తప్ప ఈ గడ్డుపరిస్థితి నుండి బయటపడే అవకశాలు లేవని పరిశీలకులు భావిస్తున్నారు. కొందరు ఈవేదన నుండి ఉపశమనం కోసం మద్యానికి దగ్గరవుతున్నారు. అది అలవాటుగా మారితే పరిస్థితి చేయిదాటిపోతోందని పరిశీలకులు విచారం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఆశలన్నీ ట్రిపుల్‌ఆర్ నిర్మాణంపైనే ఉన్నాయి. ఆ శుభగడియకోసం మండలప్రజలు వేయ్యికళ్ళతో ఎదురు చూస్తున్నారు.

తప్పుడు పత్రాలను సృష్టించి

స్థలాన్ని విక్రయించిన పలువురు అరెస్ట్

మలక్ పేట,మార్చి 18, ప్రభాతవార్త: తప్పుడు వారసత్వం పత్రాలను సృష్టించి స్థలాన్ని విక్రయించిన కుమారుడుతో పాటు అతనికి సహకరించిన మరో ముగ్గురిని అరెస్ట్ చేసిన సంఘటన చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. హస్తినాపురం కు చెందిన వృద్ధురాలు రాచమల్ల పుష్పమ్మ (80)తన భర్త (లేట్) నరసింహ అమ్మ, తన అత్త(లేట్) వెంకటమ్మకు మలక్ పేట పల్టాన్ లో 210 గజాల స్థలం ఉంది. వెంకటమ్మకు ఇద్దరు కుమారులు వారిలో ఒక కుమారుడు నరసింహ తన భర్త కాగా మరొక కుమారుడు లింగయ్య. 1999లో లింగయ్య మరణించగా అతనికి ఐదు మంది కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా ఐదో కుమారుడు సురేందర్ కు తన వాటాకు వచ్చిన 105 గజాల స్థలంలో ఇల్లు నిర్మించుకున్నారు. మిగిలిన 105 గజాల స్థలం మా భర్త నరసింహాది. మాకు ముగ్గురు కుమారులు వెంకటేష్ ,శ్రీనివాస్, రాజు, ఇద్దరు కుమార్తెలు భూదేవి, శ్రీదేవిలు 105 గజాల స్థలానికి వారసులు. 2006లో మా భర్త నరసింహ చనిపోయాడు. మా మొదటి కుమారుడు వెంకటేష్ మరణించగా నా చిన్న కుమారుడు రాజు 12 సంవత్సరాల నుంచి కనిపించడం లేదు. రెండో కుమారుడు శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులతో కలిసి బ్రాహ్మణపల్లిలో నివాసం ఉంటున్నారు. కాగా 2024లో తన 105 గజాల స్థలాన్ని పుష్పమ్మ అమర్ నాథ్ గౌడ్, శ్రీనివాస్ రాజులకు విక్రయించడం జరిగింది. అనంతరం తన మనుమడు సంజయ్, కొనుగోలుదారులతో కలిసి స్థలాన్ని అప్పగించడానికి రాగా సురేందర్ అతని కుమారుడు కలిసి వారిని అడ్డుకోవడం తోపాటు తన కుమారుడు శ్రీనివాస్ ఈ స్థలం తన భార్య అయిన రాచమల్ల రాణి కి విక్రయించడం జరిగిందని తెలిపారు. దీంతో పుష్పమ్మ అజంపుర రిజిస్ట్రేషన్ కార్యాలయంలో డాక్యుమెంట్లను పరిశీలించగా తన కుమారుడు రాజమళ్ళ శ్రీనివాస్ తాను మాత్రమే ఆస్తికి వారసుడని తప్పుడు వారసత్వ పత్రాలను సృష్టించడని తెలిసింది. తమ ఆస్తికి తాము అందరము వారసులమని, తప్పుడు వారసత్వ పత్రాలు సృష్టించి స్థలాన్ని విక్రయించిన తన కుమారుడు రాచమల్ల శ్రీనివాస్ తో పాటు రాచమల్ల రాణి సురేందర్, సందీప్ కుమార్ లపై చర్యలు తీసుకోవాలని వృద్ధురాలు పుష్పమ్మ చాదర్ ఘాట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ఎస్ ఐ రవి రాజ్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టి నిందితులు శ్రీనివాస్, రాణి ,సురేందర్, సందీప్ కుమార్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

కుటిల రాజకీయాలకు పాల్పడితే సహించం : జక్కిడి

మన్సూరాబాద్,మార్చి 18, ప్రభాతవార్త:

మన్సూరాబాద్ డివిజన్ లో కుటిల రాజకీయాలు చేస్తున్న కార్పో రేటర్ కొప్పుల నర్సింహ రెడ్డి తన పద్ధతి మార్చుకోవాలని లేకుంటే తాము వారి వెంట పడడం ఖాయమని బీఆర్ ఎస్ డివిజన్ నాయకులు జక్కిడి రఘు వీర్ రెడ్డి హెచ్చరించారు. డివిజన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేటర్లు కొప్పుల తో పాటు వంగా మదుసూదన్ రెడ్డిలు ఉదయం బీజేపీ లో సాయంత్రం మధుయాష్కి ను కలవడం నిజం కాదా అని ప్రశ్నించారు. వాళ్ళు త్వరలోనే బీజేపీ పార్టీ ని ముంచి కాంగ్రెస్ లో చేరుతారని అన్నారు. ఎం ఎల్ ఏ సుధీర్ రెడ్డి చేసిన శంకుస్థాపనలకు పోలీస్ లను అడ్డం పెట్టుకొని తిరిగి శంకుస్థాపనలు చేయడం నర్సింహ రెడ్డి కే చెందిందని ఎద్దేవా చేశారు. నర్సింహ రెడ్డి దగ్గర ఉన్నవాల్లె గంజాయి, పేకాట , వ్యభిచారం చేసే వాళ్ళని త్వరలోనే అందరి బండారం ఆధారాలతో బయట పెడతానని అన్నారు. త్వరలో కార్పొరేటర్ పదవి పోతుందనే భయంతో ఎం ల్ ఏ సుధీర్ రెడ్డి పై తమ పై నర్సింహ రెడ్డి నీచ రాజకీయాలకు దిగుతున్నాడని ఇక నుండి తమంత అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశం లో సతీష్ యాదవ్ , రామ చారి , లింగం అఖిల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

అత్తాపూర్ మార్చి18, ప్రభాతవార్త :

"మానవ సేవే మాధవ సేవా", వై ఆర్ జి కేర్ మరియు తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ బుద్వేల్ రైల్వే స్టేషన్ ఓల్డ్ కర్నూల్ రోడ్‌లో నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో షుగర్, బీపీ, హెచ్ఐవి వంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సంపూర్ణ సురక్ష కేంద్రం ఉస్మానియా జనరల్ హాస్పిటల్ సౌజన్యంతో విజయవంతంగా నిర్వహించారు. సంస్థ చైర్మన్ ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ, ఆరోగ్యమే అసలైన ఆస్తి అని, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేలా "మానవ సేవే మాధవ సేవా" పథకంలో మరింత ఎక్కువ సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవ సేవే మాధవ సేవా చైర్మెన్ కుమారస్వామి,డైరెటర్లు కొంపల్లి జగదీష్, డాక్టర్ చేతన్, ఐసి టీ సి కౌ న్సిలర్లు రమణ రెడ్డి బోది రెడ్డి, ఎల్ టీ జేమ్స్, సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ జి శ్రీకాంత్, డైరెక్టర్లు రమేష్ రెడ్డి, గోంత్యాల శ్రీనివాస్, హేమలత, గాయత్రి, పిహెచ్ ఏం టీ చంద్రకళ, ఏం పి హెచ్ ఏ శిరీష ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

శివరాంపల్లి పాఠశాలలో వార్షికోత్సవ సంబరాలు

-పాల్గొన్న మండల విద్యాధికారి శంకర్ రాథోడ్

అత్తాపూర్ మార్చి18, ప్రభాతవార్త :

ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా పథకంలో భాగంగా మంగళవారం శివ రాంపల్లి పాఠశాలలో వార్షికోత్సవం ఘనంగా జరుపుకున్నారు. 60 ఏళ్ళ పాఠశాల చరిత్రలో వార్షికోత్సవం జరుపుకోవడం ఇదే మొదటి సారి కావడంతో విద్యార్థుల ఆట పాటలతో చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా మండల విద్యా శాఖ అధికారి శంకర్ రాథోడ్ హాజరై విద్యార్థులను అభినందించారు.అనంతరం ఆయన మాట్లా డుతూ... స్వీయ క్రమశిక్షణ అలవర్చుకోవాలని, పాఠశాలలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మా ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ సునీత, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యుల ప్రభాకర్ రెడ్డి, గ్రామస్తులు, ప్రధానోపాధ్యాయులు కిషన్, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఆ గ్రామ ప్రజల సమస్యను పరిష్కరించండి

-అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

అత్తాపూర్ మార్చి18,ప్రభాతవార్త : హనుమాన్ నగర్,భూపాల్ నగర్ జలాల్ బాబా నగర్ ప్రజలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. ప్రజలు అడిగింది చెయ్యడమే నా బాధ్యతని అన్నారు.మంగళవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ..... గత 40 ఏళ్లుగా ఫారెస్ట్ భూముల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని హనుమాన్ నగర్,భూపాల్ నగర్ జలాల్ బాబా నగర్ గ్రామాల ప్రజలు ఇండ్లు నిర్మించుకొని నివాసముంటున్నారని వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని గత ముఖ్య మంత్రులు వైయస్ రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, కెసిఆర్ లను అడగడం జరిగిందని కానీ ఇంతవరకు పరిష్కారం కాలేదని వాపోయారు. వారికి ప్రతి ఎన్నికల్లో పట్టాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరుగుతుందని నన్ను నియోజకవర్గ ప్రజలు నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని వారు అడిగినది చేయాల్సిన బాధ్యత నాపై ఉందని పేర్కొన్నారు. ఆ గ్రామంలో నీళ్ల రోడ్లు వేయాలనా ఇబ్బందికరంగా మారిందని అధికారులు, మంత్రులు సమక్షించి సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ ప్రభుత్వమైనా ఆ గ్రామ ప్రజలకు పట్టాలులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పైన పూర్తి విశ్వాసం ఉందని అన్నారు. ప్రజలు నన్ను నాలుగు సార్లు గెలిపించారని వాళ్ళ అడిగింది నేను చేయకపోతే నేను ఎందుకని ఆవేదన వ్యక్తం చేశారు.

మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ కమిటీ

మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ కమిటీ చైర్మన్‌గా సీనియర్ జర్నలిస్టు రఘుపతి, గౌరవ అధ్యక్షులుగా కర్నాటి మనోహర్, మల్లేష్‌యాదవ్, పాపయ్యగౌడ్, దత్తు నాయక్, ముఖ్య సలహాదారుడిగా కడారి జంగయ్య యాదవ్, సభ్యులుగా రవికుమార్, ఆంధ్యనాయక్, రమేష్, నరసింహా, కృష్ణ నాయక్, శ్రావణ్ కుమార్, చంద్రకాంత్‌లను ఎన్నుకున్నారు. కమిటీలో మండలంలోని ప్రతి గ్రామానికి చెందిన నాయకులకు అవకాశం కల్పిస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

ఽ.

పేద విద్యార్థులకు రూ.91 వేల ఫీజుల చెల్లింపు

షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి 18 : షాద్‌నగర్ పట్టణంలోని ది హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకుడు బొబ్బిలి ప్రవీణ్ స్థానిక సెయింట్ మేరీ పాఠశాలలో చదువుకునే పలువురు విద్యార్థులకు రూ.91 వేల ఫీజులను చెల్లించారు. స్థానిక ఎంఈవో మనోహర్ ద్వారా పాఠశాల హెచ్ఎం జగదీష్‌కు ఈ మొత్తాన్ని అందజేశారు.

మహేశ్వరం మండలాన్ని ఫోర్త్ సిటీలో కలిపే వరకు పోరాటం ఆగదు

మహేశ్వరం, మార్చి 18 ప్రభాతవార్త : మహేశ్వరం మండలాన్ని ఫోర్త్ సిటీలో కలిపే వరకు పోరాటం ఆగదని అఖిల పక్షం జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మహేశ్వరం మండల కేంద్రంలో సీనియర్ జర్నలిస్టు రఘుపతి, మనోహర్‌ల ఆద్వర్యంలో అఖిలపక్షం నాయకుల, ప్రజా సంఘాల నాయకుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

హైదరాబాద్‌కు కూతవేటు దూరంలో ఉన్న మహేశ్వరం మండల ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదన్నారు.మహేశ్వరం ప్రాంతాన్ని వలస నేతలు అబివృద్ధి చేయకుండా గాలికి వదిలేశారన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలుపుకుని మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాల్లో ఫ్యూచర్ సిటీ జేఏసీ కమిటీ ద్వారా గ్రామాలోకి వెళ్లి సభలు, సమావేశాలు పెడతామన్నారు. ఫ్యూచర్ సిటీలో(ఫోర్త్ సిటీలో) మహేశ్వరం మండలాన్ని కలిపే వరకు పోరాటం చేస్తామన్నారు. అవసరమైతే శ్రీశైలం జాతీయ రహదారిపై రాస్తారోకో, అమరణ నిరాహార దీక్షలు చేస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ జేఏసీ కమిటీలో అన్ని గ్రామాల నాయకులకు అఖిలపహేక్షం నాయకులకు అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు శివ, పాండు నాయక్, రాయప్ప, రాజు నాయక్, కంది రమేష్, కృష్ణ నాయక్, యాదయ్య, బిజెపి , బీఆర్ఎస్, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో దొంగతనాలపై జాగ్రత్తలు తీసుకోవాలి

కొత్తవారి కదలికలపై పోలీసులకు సమచారం ఇవ్వాలి

ప్రతి ఇంటి ముందు సిసి కెమెరాలను అమర్చుకోవాలి

చేవెళ్ల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్ భూపాల్ సూచన

చేవెళ్ల మార్చి 18,ప్రభాతవార్త : వేసవిలో చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్ భూపాల్ సూచించారు.చేవెళ్ల మండలంలోని ప్రతి ఒక్కరు తమ ఇంటి ముందు సిసి కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. చేవెళ్ల మండలంలోని గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచా రిస్తున్న, అనుమానస్పదంగా తిరుగుతున్న పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో రాత్రి వేళల్లో పోలీసుల గస్తీలను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఆప్రమాత్తంగా ఉంటే ఎలాంటి దొంగతనాలు జరగవన్నారు. వేసవికాలంలో పిల్లలకు సెలవులు ఉండడంతో ఇండ్లకు తాళాలు వేసి వెళ్తుంటారని, ఇదే అదనుగా భావించి దొంగలు దొంగతనాలు పాల్పడుతారన్నారు. వేసవిలో విహార యాత్రలు, తీర్థయాత్రలు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దూరప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, పోన్ నెంబర్ను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలపాలన్నారు. ఊళ్లకు వెళ్లేవారు ఇంటిని గమనించామని ఇరుగు, నమ్మకస్తులైన పోరుగువారికి చెప్పి వెళ్లాలని తెలిపారు.చేవెళ్ల మండలంలో ప్రజల సహకారంతో పోలీసులు నిఘానేత్రాలను ఏర్పాటు చేశామన్నారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేధించారని చెప్పారు. ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. కిటికీల వద్ద ఇంటి తాళాలు పెట్టి నిద్రించకూడ దని, ఇంటి కిటికిలను మూసివేయాలని, వాటికి ఉన్న బోల్టులు సక్రమంగా ఉన్నయో లేదో ఎప్పటి కప్పుడు సరిచూసుకోవాలన్నారు. బంగారు ఆభర ణాలు ధరించి అరుబయట నిద్రించకూడదని, ఇంట్లో పడుకున్నా కిటికీలు తెరిచి ఉండేవైపు పడు కోరాదని తెలిపారు. దుస్తుల్లో డబ్బులు పెట్టి కిటికి టీలను, తలుపులకు తగిలించరాదన్నారు. వేసవి లో కిటీకీలను తెరిచి నిద్రిస్తుంటారని, దొంగలు కిటికిల్లో నీళ్లు చల్లి బయటకు రాగానే దోస్తారన్నారు. దాబాలు, ఆరుబయట చల్లగాలికి పడు కున్న వారి ఇళ్లల్లో దొంగతనాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. రాత్రి సమయాల్లో ఆరుబయట పడుకోవడం మంచికాదని తెలిపారు. సాధ్యమైనంత వరకు ఇంట్లోనే పడుకోవాలని, ఇంటి ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసు కోవడం, పెంపుడు కుక్కలను ఇంటిలో ఉంచాలని తెలిపారు. మేడపై నిద్రించేవారు ఒంటిపై నగలు వేసుకుంటే దొంగలు నగలు లాక్కెళ్ళే అవకాశం ఉందని కావున నగలు ధరించవద్దని తెలిపారు. పగటి వేళల్లో ఎక్కువగా ఇంటికి వచ్చి బంగారాన్ని మెరుగుపెడతామని చెప్పేవారిని నమ్మవద్దని చెప్పారు. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనడకుండా బోర్ కర్టెన్ వేయాలని, మహిళలు బయటకు వెళ్తే మెడచుట్టూ కొంగు కప్పుకుని వెళ్లాలని, సాధ్యమైనంతా వరకు బంగారాన్ని ప్రదర్శించద్దన్నారు. గ్రామాలకు వెళ్లేవారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలని తెలిపారు. ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్ పాల వారిని రావద్దని చెప్పాలన్నారు. పని మనుషులను ఉంటే రోజు వాకి

ఉన్నత స్థాయికి ఎదగాలి

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న జిహెచ్ఎం సునీత

జిల్లెడుచౌదరిగూడ, మార్చి18(ప్రభాతవార్త:తమపాఠశాలలోవిద్య నభ్యసించిన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని చౌదరిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిహెచ్ఎం సనీత అన్నారు. మంగళవారం పాఠశాలలో చదువుతన్న పదవతరగతి విద్యార్థులకు విడుకోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తమ పాఠశాలలో చదివినన్ని రోజులు ఎంతో శ్రద్ధగా చూసుకున్నామని అన్నారు. వారి బంగారు భవిష్యత్తు కోసం వారికి మంచి విద్యాభోదనను అందించామని ధీమా వ్యక్తం చేశారు. వారు తమ పాఠశాల నుంచి ఉన్న చదువుల కోసం వెల్తుంటె ఎంతో బాదగా ఉందని పెర్కొన్నారు. విద్యార్థులు పరీక్షలలో ఎలాంటి బయాందోళకు గురికాకుండ శ్రద్ధతో పరీక్షలు రాసి మంచి మార్కులు సాదించాలని ఆమె ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు పార్వతమ్మ, సుశీల, భానుచంద్ర, కళ్యాణి, వాణి, సబిత, భాగ్య, శంకర్, నరేందర్, కుశలయ్య, శ్రీనివాస్, విఠల్, మహేష్ ఉన్నారు.

విద్యార్థులకు ఉపాధ్యాయులే మార్గదర్శకులు
కడ్తాల్ పోలీసు ఇన్స్పెక్టర్ శివప్రసాద్

కడ్తాల్,మార్చి18,ప్రభాతవార్త:విద్యార్థులకుఉపాధ్యాయులే మార్గదర్శకులని కడ్తాల్ పోలీసు ఇన్స్పెక్టర్ శివప్రసాద్ అన్నారు. మంగళం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమా వేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగయ్య అధ్యక్షతన నిర్వ హించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోని మంచి నాయకత్వం లక్షణాలు పెంపొందించు కోవాలని క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో మంచిఉన్నతస్థానంలోఉండాలని విద్యార్థులకు సూచించారు.(పభుత్వ పాఠశాలలో ఇంతపెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వకారణమని ఉపాధ్యాయులను అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పాల్గొన్నారు

అసెంబ్లీలో బిసి బిల్లు ప్రవేశపెట్టిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

నందిగామ, మార్చి18 ప్రభాతవార్త: బీసీలకు విద్యా, ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ సోమవారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం బీసీ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించడం చారిత్రాత్మకమని నందిగామ మండలం బండోనిగూడ కాంగ్రెస్ సీనియర్ నేత పసుల బుచ్చయ్య హర్షం వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చిన 75 సంవత్సరాలనుండి ఇప్పటివరకు బీసీలకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు 42శాతంపెంచడం గర్వించదగినది అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి,పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు బిల్లుకు బేషరుతుగా మద్దతు తెలిపిన వారందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా కురుమారియమ్మ బోనాలు

కురుమారియమ్మ బోనాలతో ఊరేగింపుగా వెలుతున్న భక్తులు

కీసర,మార్చి18,ప్రభాతవార్త: తమిళులు ఎంతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే కురుమారియమ్మ బోనాలను మంగళవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని కీసర గ్రామంలో తీశారు.కురుమమారియమ్మ పూజారి అశోక్ ఆద్వర్యంలో సోమవారం రాత్రి నూర్‌మహ్మద్ చెరువు నుండిఅమ్మవారిఘట్టం108కలశాలతోఅమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా తీసుకురావడం జరిగింది.మంగళవారం కీసర గ్రామంలోని తమిళులు తమతమఇంట్లోనుండి బోనాలను ఊరేగింపుగా ఆలయం వరకుకోళ్లు,ఎ కలతో రావడం జరిగింది.ఆర్సిఎం ప్రకాష్ కుటుంబ సభ్యుల సహకారంతో భక్తులకు అన్నదానం నిర్వహించడం జరిగింది.ో మాజీ సర్పంచ్ తటాకం నారాయణశర్మ,మాజీ ఎంపిటిసిలు బెలిదే రమేష్‌గుప్తా, మచ్చాని జంగయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్‌రెడ్డి,సీతారామచంద్ర స్వామి ఆలయ చైర్మన్ నాయకపు వెంకటేష్,నాయకులుతటాకంభానుశర్మ,నల్లవెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎండా కాలంలో మంచినీటి సమస్య రాకుండా చూడాలని వినతి

వీది దీపాలు,మంచినీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని కమీషనర్‌కి వినతి పత్రం అందజేస్తున్న రామిడి విజయ్‌రెడ్డి

కీసర,మార్చి18,ప్రభాతవార్త:దమ్మాయిగూడ మున్సిపాలటీ పరిధిలోని కీసర గ్రామంలోని వివిద కాలనీలలో వీది దీపాలు,మంచినీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్‌రెడ్డి మంగళవారం మున్సిపల్ కమీషనర్ నాగమణికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రామిడి విజయ్‌రెడ్డి మాట్లాడుతూ కీసర ప్రధాన చౌరస్తాలో వీది దీపాలు లేక రహదారి వెంట ప్రయాణం చేస్తున్న వారు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అలాగే ఎండాకాలంలో వివిద కాలనీలలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని కోరారు. నాయుడుకు తెలంగాణలోని వెంకటేశ్వర స్వామి భక్తులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. సోమ మంగళవారాల్లో తెలంగాణ సిఫారసు లేఖలపై విఐపి బ్రేక్ దర్శనం కేటాయింపు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉన్నత స్థితికి చేరుకోవాంటే ఉన్నత విలువలు ముఖ్యం

మనస్తత్వ శాస్త్రసవేత్త పి.లక్ష్మణ్

బొంరాస్‌పేట్, మార్చి18, ప్రభాతవార్త: విలువ, నిర్ణయం, భవిష్యత్ అనే మూడుఅంశాలతోనే మనిషి ఉన్నత స్థితికి చేరుకుంటాడని ప్రముఖ మనస్తత్వ శాస్త్రవేత్త డాక్టర్ పి.లక్ష్మణ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రదానోపాధ్యాయుడు హరిలాల్ అధ్యక్షతన జరిగిన పాఠశాలవార్షికోత్సవకార్యక్రమానికి ఆయనముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగాఆయనహాజరై విద్యార్థుల నుద్దేశించి ప్రసంగిస్తూ ప్రధానంగా మూడు అంశాలే ప్రతి మనిషి ని ఉన్నత స్థితికి చేర ఽస్థాయిని వివరించాడు. మొదటిది విలువలతో కూడిన జీవితం గడపాలని,రెండవది సరైన సమయానికి సముచిత నిర్ణయం తీసుకోవాలని, ప్రాణాంతకమైన కష్టాలూ ఎదురై ప్రపంచం మొత్తం ఏకమై ఒంటరి చేసినా భవిష్యత్ పై ఆశతోప్రతిమనిషి జీవించాలని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాన్ని ఉదాహరణలతో అందించాడు. సింహం, ఏ నుగు తదితర క్రూర జంతువులకు ఎలాంటి పేర్లుండవని కానీవాటికివిలా శిక్షణ ఇస్తే అలా మసలు కుంటాయని, ప్రతిమనిషి కూడా తన జీవితంను ఆదర్శంగా మలచు కోవాలని సూచించాడు. పెన్ను, ఫోను, వేసుకునే బట్టలు ఇలాప్రాణం లేని ప్రతి వస్తువు కు ఎంతో కొంత వాటి విలువ వాటికి ఉంటుందనీ, అలాంటప్పుడు ప్రాణమున్న మనిషి ఇంకెంత విలువతో జీవించాలో గ్రహించి జీవించాలని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా హాజరైనా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, మార్చి 21న

విద్యార్థులకు ప్రేరానాత్మక సందేశాన్ని ఇస్తున మనస్తత్వ శాస్త్రస వేత్త డాక్టర్ పి.లక్ష్మణ్

జరగ నున్న పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల బృందం 10 వ తరగతి విద్యార్థులకువీడ్కోలు పలికారు.విద్యార్థులుచేసినసాంస్కృతికకార్యక్రమాలు వీక్షకుల ం అలరించాయి.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు నర్సింలు గౌడ్, జయకృష్ణ, రాంచంద్రా రెడ్డి, మల్లేశ్, వెంకట్ రాములు గౌడ్, బీజేపీ నేత జగదీష్ సాగర్, మేము సైతం సంస్థ వ్యవస్థాపకుడు పెంటయ్య, మోటివేటర్ సేవా కుమార్, ఉపాధ్యాయులు బాకరం మల్లయ్య, చంద్రశేఖర్, అనిల్ కుమార్, కాశప్ప, శ్రీకాంత్, పాండు,భవాని,రిజ్వానవిద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్షల్లో ఆందోళన వద్దు

జిల్లెడుచౌదరిగూడ,మార్చి 18,ప్రభాతవార్త: విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షలలో ఎలాంటి ఆందోళ చెందరాదని గణితఫోరం షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు నర్సింహులు మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. అన్ని సబ్జెక్టులకంటే గణితంచాల సులువని అన్నారు. విద్యార్థులు మానసిక ఆందోళనకు గురికాకుండ పరీక్షలు బాగా రాయాలని అన్నారు. గణిత అంశాలపైదృష్టి సారించాలని ఆయన పెర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం

షాద్‌నగర్,ప్రభాతవార్త,మార్చి18:ఆచార్యదేవ ఏమంటివి.. ఏమంటివి..అంటూ కుర్రకారుకు సమాధానం చెప్పేలా.. వేదిక దద్దరిల్లేలా ఏకపాత్రాభినయం చేసి అలరించాడు విశ్రాంత ఉద్యోగి కె.శ్రీనివాస్ రెడ్డి. స్థానిక విశ్రాంత ఉద్యోగులలో ఒకరైన నల్గొండ జిల్లా కోదాడలో తెలంగాణ సాంస్కృతిక శాఖ ద్వారా విశ్రాంత ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా వేదిక నెక్కిన ఆయన సుయోధన ఏకపాత్రాభినయంతో అలరించారు. రాష్ట్ర వ్యాప్తంగా విశ్రాంత ఉద్యోగులకు జరిగిన ఈ పోటీలో శ్రీనివాస్ రెడ్డి తృతీయ బహుమతి అందుకున్నారు. అంతే కాకుండా పట్టణానికి చెందిన విశ్రాంత ఉద్యోగులు అక్కి నర్సింలు శ్రీకృష్ణుడిగా, చిన్నయ్య అల్లూరి సీతారామరాజుగా ఏకపాత్రాభినయాలతో అలరించి ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వి.రామారావు, ప్రధాన కార్యదర్శి ఎం.జనార్ధన్, కోశాధికారి పాండు, శంకర్, రమావేవి, గిరిజ తదితరులు వారిని అభినందించారు.

పాఠశాలలో నీటి శుద్ధి యంత్రం ఏర్పాటు

షాబాద్, మార్చి 18, ప్రభాతవార్త: మండల పరిధిలోని చందనవెల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం నీటి శుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేశారు. చందనవెల్లి గ్రామానికి చెందిన చిప్పలపల్లి గోపాల్ కుమారుడు చిప్పలపల్లి మనివర్షిత్ పుట్టిన రోజు సందర్భంగా పాఠశాలలో నీటి శుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని స్కూల్ ఛైర్మన్ షాబాద్ అనసూయ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ కుమ్మరి నర్సింలు, గ్రామస్తులు నర్సింహారావు, చేవెళ్ల స్వామి, కందివనం రామస్వామి, చిప్పలపల్లి గోపాల్, మాజీ ఉప సర్పంచ్ ప్రమీల, వెంకటయ్య, మీరంపల్లి వెంకటేష్, వడ్ల రాఘవచారి, గూడూరు మహేందర్ రెడ్డి, గుర్రం రమేష్, కశిరెడ్డి మహిపాల్ రెడ్డి, దాసరి మహేందర్, చిప్పలపల్లి శ్రీశైలం, మొహమ్మద్ యూనూస్, సప్పిడి ప్రవీణ్ రెడ్డి, చిన్న అనంతయ్యాల మల్లేష్, అప్పాలి కిష్టయ్య, చిప్పలపల్లి నరహరి, పంతులు ఆనంతం, సుక్క వరప్రసాద్, దప్పేట నరేష్, కందివనం కృష్ణయ్య,కూతలశ్రీహరి, గ్రామస్థులు పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా బి.రాములు

గౌడ్ శంకర్‌పల్లి, మార్చి 18, ప్రభాతవార్త: బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా శంకర్‌పల్లి మండలం ఎల్వెర్తి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు బసగళ్ల రాములుగౌడ్ నియమితులయ్యారు. ఎల్వెర్తి గ్రామ ఎంపీటీసీ సభ్యుడుగా, శంకర్‌పల్లి మండల బిజెపి అధ్యక్షుడిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన అంచలంచలుగా ఎదిగి నేడు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడి స్థాయికి ఎదిగదంపట్ల పలువురు బిజెపి నాయకులు వర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం నూతనంగా ఎన్నికైన రాములుగౌడ్ ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి బయానంద్ యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్ కన్నా, మున్సిపల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, హరి గౌడ్, ప్రతాపరెడ్డి, పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు జర్నలిస్టుల వినతిపత్రం

షాద్‌నగర్, ప్రభాతవార్త,మార్చి18 : సమాజంలో నాలుగవ స్తంభంగా మీడియా రంగం గొప్ప పాత్ర పోషిస్తుందని, కానీ జర్నలిస్టుల పేరుతో చలామణిఅవుతూ సోషల్ మీడియా ముసుగులో అసభ్య పదజాలంతో దూషిస్తూ ఒవైపు మీడియా రంగాన్ని అప్రతిష్ట పాలు చేస్తూ, శాంతికి విఘాతం కలిగించే విధంగా ప్రవరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలోమెయిన్‌స్ట్రీమ్‌మీడియాఅధ్యక్షుడు మిద్దెల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టులు ఎల్. మోహన్ రెడ్డి, కేపీ, రంగనాథ్, శరత్ కుమార్, మారం చంద్రశేఖర్, రాఘవేందర గౌడ్ తదితరులు జర్నలిస్టుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే శంకర్ మీడియా రంగంలో జరుగుతున్న పరిణామాలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరి శీలిస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈఅంశాలపట్ల సానుకూలంగా ఉన్నారని, త్వరలోనే ఒకకమిటీనికూడ నియమించ బోతున్నట్లు సూచనప్రాయంగా తెలిపారు. నరేష్,రమేష్, దిశరమేష్, బాలరాజేష్, వి6 రాజేష్, ఫయాజ్ పాల్గొన్నారు

పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

వీడ్కోలు పొందుతున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

దుద్యాల్,మార్చి18, ప్రభాతవార్త: ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలోప్రధానోపాధ్యాయులువిజయరామారావు మాట్లాడుతూ, విద్యార్థిని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు మంచిగా రాసి ఉన్నత ఫలితాలు సాధించాలనిఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, అభయ్ కుమార్, మల్లప్ప, రవీందర్ గౌడ్, సుధాకర్ రావు, రాములు, ముకుంద రెడ్డి, రవి నాయక్, రమేష్,సాలిభాయి,మాధవి, నవీన విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

దుద్యాల్, మార్చి 18, ప్రభాతవార్త: మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో శ్రీ గాయత్రి పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు ఒకరోజు పాటలు బోధించారు. ప్రిన్సిపాల్ గా సిద్దు నాయక్, డీఈవోగా చందన, ఎంఈఓ గా స్రవంతి, డాక్టర్ గా శ్రీకాంత్‌తమవిధుల ం నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ రమేష్ గౌడ్, ఉపాధ్యాయులు జ్యోతి,సావిత్రి లావణ్యలుపాల్గొన్నారు.

ఎల్లమ్మబోనాల ఊరేగింపు

షాబాద్,మార్చి 18, ప్రభాతవార్త: మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడ గ్రామంలో ఎల్లమ్మబోనాల ఊరేగింపును మంగళవారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి ఉపవాస దీక్షలో చేపట్టి బోనాలను అలంకరించారు. పోతురాజుల నృత్యాలు, శివసత్తుల విన్యాసాల నడుమ గ్రామస్థులు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షుడు మాణయ్య, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ మల్లేష్, నేతలు పాండు, రామస్వామిలు పాల్గొన్నారు.

హైస్కూల్లో ఘనంగా వీడ్కోలు సమావేశం

నందిగామ మార్చి 18 ప్రభాతవార్త :
మండల కేంద్రమైన నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల ఆటపాటలతో అలరి ంచారు.
వేడుకల్లో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ ఎంపీ టీసీలు కొమ్ముకృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లెకుమార్‌గౌడ్, నాయకులుదారసురేష్, పిట్టల రాములు, తడకలజంగయ్య, కేశమోని రామచంద్రి,

పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

ఎనిమిది రోజులుగా ఎమ్మార్పీఎస్ నిరాహార దీక్షలు

నియమకాల్లో వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్

మొయినాబాద్,మార్చి18,ప్రభాతవార్త: ఎమార్పీఎస్ వ్యవస్థాపకులుపద్మశ్రీ మందక్రిష్ణ మాదిగ పిలుపుమేరకు మొయినాబాద్ మండల అధ్యక్షుడు కొండిగారిమహేందర్ఆధ్వర్యంలో గత8 రోజులుగా మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరహరదీక్షలు కొనసాగుతున్నాయి, ఎమ్మార్పీ ఎస్ కార్యాకర్తలకు అండగా మండలం లోని చిన్న మంగళారంగ్రామానికి చెందిన రంగారెడ్డి మాజి జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నేపాగ నర్సింగ్ రావు మద్దతు తెలుపుతు తనవంతు ఆర్థికంగా దీక్షలకు సహాయం అందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎబీసీడి వర్గీకరణ కోసం మందక్రిష్ణ మాదిగ అన్నగత 30 ఏళ్ళ నుండి పోరాటచేస్తు,

ఈదేశ అత్యున్నత న్యాయస్థానం వర్గీకరణ రాష్ట్రాలు చేసోకోవాలని తీర్పు ఇచ్చిన కొన్ని గంటలోనే రాష్ట్రా అసెంబ్లీలో చర్చలు జరిపారు, వర్గీకరణకోసం శ్యమీమ్ అక్తర్ తో కమిటి వేయించారు,కాని అట్టికమీటి నివేధికలో30ఏళ్ళ పోరాటం చేసిన మాదిగలకు సరైన న్యాయం దక్కలేదని, తేల్చాల్సిన వాటా లేక్కలను తేల్చి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా ఉన్న పట్టికి త్వరితగతిన మాదిగలు కోరుకున్న, సరైన న్యాయబద్ధమైన వాటా పంపకాలే వెంటనే చేపట్టి, ప్రభుత్వ ఉద్యోగ నియమకాల్లో వర్గీకరణను అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్‌చేశారు,ఈ ఎమార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు దార్గుపల్లి రాజు, మండల సీనియర్ నాయకులు ఈ వెంకట్రావు మాదిగ, బోడ పెద్ద భాస్కర్ మాదిగ,బోడ భిక్షపతిమాదిగ, ఇందు ర్పాటి రవిమాదిగ,సురంగల్ అధ్యక్షులు కుమార్ మాదిగ, రెడ్డిపల్లినాయకులు ప్రవీణ్‌మాదిగ ,కుమార్‌మాదిగ,చిల్కూర్‌మాజిఅధ్యక్షుల ంకొండ గారి ప్రవీణ్ మాదిగ, చిల్కూర్ గ్రామ పెద్దలు ఆంధ్రూస్‌మాదిగ,జీవంత్, భాస్కర్, గోపాల్, సామయ్య, పాల్గొన్నారు.

ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు

పూడూరు, మార్చి 18, ప్రభాతవార్త : విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ప్రధానోపాధ్యాయులు మోసెస్,ఉపాధ్యాయులు రాంప్రసాద్‌లు సూచించారు.మంగళవారం పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు జిల్లా పరిషత్తు ఉన్నతపాఠశాలలో 10 తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం జరింగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషిని మూడుదశలుగా విభజిస్తారని,మొదటిదియుక్తవయస్సు ఈ దశలో ఇష్టంగా చదువుకున్నవారు ఎందరో ఉన్నత శిఖరాలకు ఎదిగారని గుర్తుచేశారు. ఈనెల 21వతేదీనుండి జరిగే 10వ తరగతి పరీక్షలకు ప్రతిఒక్క విద్యార్థి ప్రణాళికబద్ధంగా చదివి హాజరు కావాలని వివరించారు.పరీక్షా కేంద్రానికి నిర్ణీత సమయంలోపల చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.పరీక్షా పత్రాన్ని ముందుగా చదివిన అనంతరం ఎలాంటి కంగారు పడకుండా ప్రశ్నలకు ప్రశాంతంగా జవాబులు రాస్తే విజయం సాధించే అవకాశం ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులురాజు,సుభానయ్య,షఫీ,స్వాతి ,జ్ఞానేశ్వరి, నాగేష్,అనూష,గ్రామస్తులుసయ్యద్‌గౌస్, వెంకట్ స్వామిగౌడ్ పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు అందించాలి

సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి మోహన్‌రెడ్డి తదితరులు

పూడూరు, మార్చి 18, ప్రభాతవార్త : రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేలా చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం పూడూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో డివిజన్ స్థాయి పురుగు మందుల డీలర్లకు స్టాక్ ఎంట్రీపై శిక్షణకార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేవానాకాలంలో రైతులకు సకాలంలో విత్తనాలు పురుగు మందులు, ఎరువులను సరఫరా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పరిగి డివిజన్‌సహాయసంచాలకులులక్ష్మీకుమారి,ఎఓ తులసీరాం,పలు మండలాల వ్యవసాయ అధికారులు,ఎఈఓలు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల పెన్నిధి సిఎం సహాయ నిధి

సిఎం సహాయ నిధి చెక్కను అందజేస్తున్న మాజీ సర్పంచ్ మొత్యా నాయక్

బొంరాస్‌పేట్, మార్చి18, ప్రభాతవార్త: నిరుపేదల పెన్నిధి సీఎం సహాయ నిధి అని బాపల్లి తాండ మాజీ సర్పంచ్ మోత్యా నాయక్ అన్నారు. మంగళ వారం తాండకు చెందిన మోతిబాయ్ కి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 50 వేల చెక్కు ను అందజేశారు. ఆమె గత కొన్ని నెలలుగా గర్భ సంచి వ్యాధి తో బాధ పడుతుంది.ఆర్థిక సమస్యల వల్ల ఆమె ఆసుపత్రికి వెళ్ళలేదు.ఇట్టి ఆరోగ్య సమస్య పరిష్కారానికై ఆర్థిక సహాయం కోసం బాధితురాలు మాజీ సర్పంచ్ సహాయంతో ముఖ్య మంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా 50 వేలు ఆమెకు మంజూరయ్యాయి.ఈ సంధర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ఆర్థిక భారంతో ఆరోగ్య సమస్యలతో ఆందోళన చెందే నిరుపేదలకు ముఖ్య మంత్రి సహాయనిధి ఎల్లప్పుడూ భరోసా కల్పిస్తూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్ సింగ్, హన్మ్యనాయక్, దాస్య నాయక్, భీమ్ల నాయక్, శివరామ్ నాయక్, గాంగ్య నాయక్, బాల్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అందెమోహన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి 18 : షాద్‌నగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందెమోహన్ జన్మదినం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందెమోహన్‌ను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ నాయకుడిగా యువతకు ఆదర్శంగా నిలుస్తూ, ఏ పని అప్పగించినా ఎలాంటి స్వార్థం లేకుండా పనులను పూర్తి చేస్తారని అన్నారు. అదేవిధంగా అందె మోహన్‌కు సీనియర్ జర్నలిస్టు కేపీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, ఆయా మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, చల్లా శ్రీకాంత్ రెడ్డి, జంగ నరసింహ్మ యాదవ్, చల

పన్నులు చెల్లించండి: మున్సిపల్ సిబ్బంది

షట్టర్లకు తాళాలు వేస్తున్న మున్సిపల్ అధికారులు

షాద్‌నగర్ రూరల్, మార్చి 18, ప్రభాతవార్త:
షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని వ్యాపార ఇతర బకాయిలు చెల్లించని పలు దుకాణాదారులకు మున్సిపల్ అధికారులు నోటీసులు జారీచేశారు. మంగళవారం పట్టణంలోని పలుదుకాణాలకు నోటీసులు అందజేసి షట్టర్లకు తాళాలు వేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, మున్సిపల్‌పరిధిలో పన్నులు కట్టని దుకాణాలకు నోటీలు ఇవ్వడం జరుగుతుందని, చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిదారుల షట్టర్లకు తాళాలు వేయడం జరుగుతుందని వారు వివరించారు. పన్నులు సకాలంలోచెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని వారు పట్టణవాసులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

బైక్ పార్కింగ్ లేక ప్రయాణికుల ఇబ్బందులు

-ఆర్టీసీ బస్టాండ్‌లో 4నెలలుగా మూతపడిన బైక్ పార్కింగ్ స్థలం

నాలుగు నెలలుగా మూతపడిన పార్కింగ్ స్థలం

షాద్‌నగర్ రూరల్, మార్చి 18, ప్రభాతవార్త:
షాద్‌నగర్‌పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన బైక్‌పార్కింగ్ గత నాలుగునెలలుగా మూతపడి ఉంది. దీంతో చాలామంది ప్రయాణికులు తమవాహనాలను ఎక్కడ పార్క్‌చేయాలో తెలియక తికమకపడుతున్నారు. కొందరు బస్టాండ్ ఆవరణలో ఉన్న ఖాళీస్థలాలో తమవాహనాలను పార్క్‌చేసినా, తమవాహనాలకు భద్రతలేకుండా పోయిందని వాపోతున్నారు. టెండర్ల ప్రక్రియ త్వరగా పూర్తిచేసి తమ సమస్యను పరిష్కరించాలని పలువురు వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు. ఒకవేళ టెండర్లప్రక్రియ ఆలస్యమైతే ఆర్టీసీ అధికారులే సిబ్బందితో పార్కింగ్‌ను నిర్వహించాలని, ఆర్టీసీకి వచ్చే ఆదాయాన్ని ఇలా వృథాచేయడం బాధాకరమైన విషయమని పలువురు వాపోతున్నారు.

ప్రోటోకాల్ ఉల్లంఘనపై మున్సిపల్ చైర్‌పర్సన్ అసహనం

సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్

కొత్తూర్, మార్చి 18, ప్రభాతవార్త:
కొత్తూర్ మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్ని కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే జరుగుతున్నాయని బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి కుటుంబడిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెప్పడం ఆయన స్థాయికి ఏమాత్రం తగదని మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్‌యాదవ్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కొత్తూర్ మున్సిపాలిటీని దత్తత తీసుకుని అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలకు మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్, చింతకింది చంద్రకళరాజేందర్‌గౌడ్, మాధవి గోపాల్‌గౌడ్‌లతో పాపిరస్ పోర్ట్‌లో విలేకర్లసమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల ముందు మంజూరైన పనులను ఇప్పుడు కాంగ్రెస్‌ప్రభుత్వం చేస్తుందని, అందుకు సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలను మీడియాకు చూపించారు. బిఆర్ఎస్ నాయకులు చూపెడుతున్న ప్రొసిడింగ్ కాపీలు చిత్తుకాగితాలని కాంగ్రెస్‌ప్రభుత్వ వచ్చాకనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిధులు మంజూరుచేయడంతోనే పనులు జరుగుతున్నాయని కాంగ్రెస్‌పార్టీ నాయకులు చెబుతున్నారని అదేనిజమైతే అందుకు సంబంధించిన ప్రొసిడింగ్‌కాపీలతో కాంగ్రెస్‌నాయకులు ముందుకు తీసుకురావాలని ఆమె సవాల్ విసిరారు. గత ప్రభుత్వంలో మంజూరైన పనులు కొన్నిపనులు వెనక్కి వెళ్లిపోతున్నాయని, కాంగ్రెస్‌కు అభివృద్ధిపట్ల చిత్తశుద్ధి ఉంటే అట్టి పనులను పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో కర్రోళ్ల లక్ష్మయ్య, శివచారి, రవినాయక్, సిటీ కేబుల్ వెంకటేశ్, ఓం ప్రకాష్‌చారి, బండి శ్రావణ్‌యాదవ్, రాఘవేందర్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

మాజీ ఎంపికి నాయకుల సన్మానం

మాజీ మంత్రి దేవేందర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ఘట్‌కేసర్ నాయకులు

ఘట్‌కేసర్, మార్చి 18, ప్రభాతవార్త:
మాజీ హోంశాఖమంత్రి, మాజీ రాజ్యసభసభ్యులు తూళ్ల దేవేందర్‌గౌడ్‌ను మంగళవారం ఘట్‌కేసర్ నాయకులు సన్మానించారు. ఘట్‌కేసర్ ఉమ్మడి మండలానికి చెందిన పలువురు టిడిపి, బిఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు దేవేందర్‌గౌడ్‌నుకలిసి శాలువాతోసన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన 73వ జన్మదినంసందర్భంగా నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, ఘట్‌కేసర్ రైతుసేవా సహకారసంఘం మాజీచైర్మన్లు సార శ్రీనివాస్‌గౌడ్, డొంకెన బిక్షపతిగౌడ్, మాజీ సర్పంచులు వేముల సంజీవగౌడ్, వరిగంటి వెంకటేశ్‌గౌడ్, మాజీ ఎంపిటిసి రంగ పరమేశ్‌గౌడ్, మాజీఉపసర్పంచ్ రాజబోయిన యాదగిరియాదవ్, నాయకులు టి.మహేశ్‌బాబు, ఎండి.సిరాజ్, సదానంద్, రాంబాబు, సార అభి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తపాలాశాఖ ద్వారా తలంబ్రాలు

షాద్‌నగర్, మార్చి 18, ప్రభాతవార్త:
భద్రాద్రిశ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణమహోత్సవం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం తపాలాశాఖద్వారా తలంబ్రాలు నేరుగా ఇంటికి అందిస్తామని తపాలాశాఖ షాద్‌నగర్ సబ్‌డివిజన్ సహాయపర్యవేక్షకుడు చల్లా రవి కుమార్ పేర్కొన్నారు. ఈనెల 31వ తేదీ వరకు రూ.450 చెల్లించినవారికి అంతరాలయార్చన 10 గ్రాములు, కళ్యాణతలంబ్రాలు, రెండుముత్యాలు, కలకండప్రసాదం, అక్షింతలు, పసుపు, కుంకుమ, రూ.150 చెల్లిస్తే ముత్యాల తలంబ్రాలు అందిస్తామన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకం ఒక వరం

ఐదు వేల మంది నిరుద్యోగులకు ఉపాధి
ఆర్టీసీ డిపోకు మరో 18 కొత్త బస్సులు
షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

షాద్‌నగర్, మార్చి 18, ప్రభాతవార్త:
గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్కో హామీని ప్రభుత్వం చిత్తశుద్ధిగా నెరవేరుస్తూ వస్తోందని, ఆరు హామీల్లో భాగంగా ఇప్పటికే కొన్ని పథకాలు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా మరో రాజీవ్ యువవికాసం పథకాన్ని ప్రారంభించారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ తెలంగాణలో రాజీవ్ యువవికాసం పథకంప్రారంభించడంవల్ల యువతకు ఉపాధిమార్గాలు పెరిగాయని, ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ నిరుద్యోగయువత కోసం ఈపథకాన్ని రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ఈపథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఐదులక్షల మందికి రూ.6 కోట్ల రాయితీ రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఒక్కో లబ్దిదారుడికి రూ.4లక్షల వరకు రుణం మంజూరు చేయనున్నారని, 60 నుంచి 80 శాతం రాయితీతో ఈరుణాలు ఇవ్వనున్నట్లు వివరించారు. ఏప్రిల్ 5వ తేదీవరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని, ఏప్రిల్ 6వ తేదీ నుండి మే 31వ తేదీవరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందన్నారు.

షాద్‌నగర్‌కు మరో 18 బస్సులు...
షాద్‌నగర్‌కు మరో 18కొత్తబస్సులను తీసుకువస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గతంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయగా 18 బస్సులు వచ్చాయని, ఇప్పుడు మరోసారి ప్రభుత్వం తన వినతిని స్వీకరించి మరో 18 బస్సులను ఇవ్వబోతున్నట్లు తెలిపారు. ఆర్టీసీ డిపోలో కొంత సిబ్బంది కొరత ఉందని, దీనిని కూడా అధిగమిస్తామని, ప్రజల రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు అన్నివిధాల చర్యలు తీసుకుంటుందని స్పష్టంచేశారు. ఈసమావేశంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ మహ్మద్‌అలీఖాన్‌బాబర్, ఆయా మండలపార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, చల్లా శ్రీకాంత్ రెడ్డి, జంగ నరసింహ్మయాదవ్, చలివేంద్రంపల్లి రాజు, హరినాథ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కె. చెన్నయ్య, మున్సిపల్ అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ దామోదర్‌రెడ్డి, ఓబిసి చైర్మన్ చంద్రశేఖర్, నాయకులు బాల్‌రాజ్‌గౌడ్, రఘు నాయక్, బస్వం, అనసూయ, నుశ్రత్‌బేగం, ఖదీర్, ముబారక్, జాంగారిరవి, కర్రోళ్లసురేందర్, శ్రీహరిగౌడ్, లింగారెడ్డిగూడ అశోక్, పాల్గొన్నారు.

సిఎం రేవంత్‌రెడ్డిని కలుసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

షాద్‌నగర్, మార్చి 18, ప్రభాతవార్త:
పకడ్బందీగా కులగణన పూర్తిచేసి బిసి జనాభా లెక్క పక్కాగా తేల్చి విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బిసి కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఆ కోటాకు చట్టబద్ధత కల్పిస్తూ రాష్ట్ర శాసనసభలో బిల్లును ఆమోదించిన నేపథ్యంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రమంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, వి.హనుమంత రావు, బిసి సంఘాల నాయకులతో పాటు సిఎంను కలిసి పుష్పగుచ్ఛం అందజేసినట్లు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని తెలంగాణ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న సిఎం రేవంత్‌రెడ్డి చరిత్ర చిరకాలం నిలిచి ఉంటుందని ఈసందర్భంగా ఎమ్మెల్యే శంకర్ కొనియాడారు.

ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్‌ప్రభుత్వం

-ఎమ్మెల్సీలతో కలిసి వినూత్న నిరసన తెలిపిన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

శాసనమండలిలో నిరసనతెలుపుతున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, తదితరులు

షాద్‌నగర్ రూరల్, మార్చి 18, ప్రభాతవార్త:
కాంగ్రెస్‌ప్రభుత్వం ఎన్నికలప్రచారంలో హామీలు ఇచ్చి వాటిని నేరవేర్చకుండా ప్రజలను మోసంచేస్తుందని ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి అన్నారు. మంగళవారం శాసన మండలిలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీలంతా కలిసి ప్రియాంకజీ స్కూటీ కహాహై అంటూ వినూత్నంగా నిరసనలుచేశారు. ఈసందర్భంగా ఉమ్మడిమహబూబ్‌నగర్ స్థానికసంస్థల ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి స్థానిక మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అయినాకూడా ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదని ఆయన ఎద్దేవాచేశారు. ఇచ్చినహామీలను అమలు చేయడం లేదంటూ ప్రియాంకజీ స్కూటీ కహా హై అంటూ ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టీ దొంగహామీలు గుప్పించి ప్రజలను మోసంచేసిందని ఆయన విమర్శించారు. విన్నూతనిరసనలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లోని ఉపాధిహామీ నిధులను విడుదల చేయాలి

-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనునాయక్

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న శ్రీనునాయక్

షాద్‌నగర్, మార్చి 18, ప్రభాతవార్త:
జాతీయ గ్రామీణ ఉపాధిహామీపథకంలో భాగంగా పనిచేస్తున్న ఉపాధికూలీల మూడువారాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదలచేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనునాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఫరూఖ్‌నగర్ మండలం పీర్లగూడ, చింపోడ్, అయ్యవారిపల్లి గ్రామాల్లో ఉపాధిహామీ పనులుచేసే ప్రాంతాలను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రటి ఎండలో పనిచేస్తున్న ఉపాధిహామీ కార్మికులకు కనీస అవసరాలైన తాగునీరు, ఎండనుంచి ఉపశమనం పొందేందుకు టెంట్లను, ప్రథమచికిత్స వంటిసౌకర్యాలు అందించాలని డిమాండ్‌చేశారు. వారంకూలీడబ్బులు వెంటనే ఇచ్చేవిధంగా చర్యలుతీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకంకింద భూమిలేని నిరుపేదలకు రూ.12వేలు వర్తింపజేయాలని, ఇళ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలని, కొత్తగా దరఖాస్తుచేసిన అందరికీ జాబ్‌కార్డులు ఇచ్చి పనికల్పించాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఉపాధి కూలీలు మల్లేష్, కిట్టు, చంద్రకాంత్, శ్రీను, యాదయ్య, శంకర్‌నాయక్, శివశంకర్, ఆంజనేయులు, కృష్ణయ్య, రామచంద్రయ్య, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

యువ వికాసమా? విద్యాభవిష్యత్తుకి ముప్పా?

-ప్రభుత్వతీరుపై బిజెవైఎం ఆగ్రహం

అసెంబ్లీ ముట్టడిలో పాల్గొన్న బిజెవైఎం నాయకులు

కొత్తూర్, మార్చి 18, ప్రభాతవార్త:
బిజెపి యువమోర్చా (బిజెవైఎం) రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడిలో బిజెవైఎం కొత్తూర్ మండలం అధ్యక్షుడు అంబటి శ్రీశైలం పాల్గొన్నారు. కొత్తూర్‌మండలం ఎస్‌బిపల్లిగ్రామానికి చెందిన బిజెవైఎం మండల అధ్యక్షులు అంబటి శ్రీశైలం కార్యకర్తలతో కలిసి అసెంబ్లీ ముట్టడికార్యక్రమంలో భాగమయ్యారు. ఈసందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400ఎకరాల భూమి ప్రభుత్వం అమ్మే యత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. బిజెవైఎం రాష్ట్రకార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన అసెంబ్లీముట్టడి కార్యక్రమంలో పాల్గొని, ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తంచేశారు. ఒకవైపు యువవికాసం అనే నినాదం ఇస్తూ మరోవైపు విద్యార్థులభవిష్యత్తుకు ముప్పుగామారేలా సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మే ప్రయత్నంచేయడం దారుణమని, ప్రభుత్వతీరును ప్రజలు ఖండించాలని, విద్యాభవిష్యత్తును కాపాడేందుకు అందరూ ముందుకురావాలన్నారు.

నిఘా నీడలో.. నందిగామ..!

ముఖ్యకూడళ్లలో, దేవాలయాల వద్ద సిసి కెమెరాల ఏర్పాటుకు పోలీసులకు సహకరిస్తున్న దాతలు

సిసికెమెరాలు ఏర్పాటుచేసిన సదర్ శ్రీనును సన్మానిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్

నందిగామ, మార్చి 18, ప్రభాతవార్త:
రోజురోజుకూ పెరుగుతున్న నేరాలను అదుపు చేయడానికి పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గతంలో వరుసగా సికింద్రాబాద్, శంషాబాద్, షాద్‌నగర్‌లలో దేవాలయంలో విగ్రహాలధ్వంసం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంఘటనలు విదితమే. దొంగతనాలు అరికట్టడానికి నిఘానేత్రాలు పలు ప్రధానకూడల్లో ఏర్పాటు చేస్తున్నారు. మహిళలపట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, చైన్ స్నాచర్లకు పాల్పడిన నిఘానేత్రం ద్వారా పోలీసులు సంఘటనాస్థలానికి వాలిపోతున్నారు. నేరాల నివారణ కోసం పోలీసులు తీసుకుంటున్న చర్యలపై జనం ప్రశంసిస్తున్నారు. నేరాలను అరికట్టాలని లక్ష్యంతో.. నందిగామ మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ప్రధాన కూడళ్ళు, దేవాలయాల వద్ద, మజీద్‌ల వద్ద నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ నేతృత్వంలో పోలీస్‌సిబ్బంది సిసికెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. రాత్రి వేళలో పోలీసులు గస్తీ నిర్వహించినా ఎక్కడో ఒకచోట చోరీలు జరుగుతుండేవి. ముఖ్యంగా నందిగామపారిశ్రామిక ప్రాంతం కావడం, తూర్పున బైపాస్ జాతీయ రహదారి, పడమర పాతజాతీయ రహదారి, రైల్వే ట్రాక్. ముఖ్యకూడళ్ళు ఎప్పుడూ రద్దీగా కనిపిస్తుంది. ఇలాంటి ప్రాంతంపై ఎక్కువగా నేరగాళ్లు చేతివాటం ప్రదర్శిస్తూ రాత్రి పగలు తేడా లేకుండా చోరీలకు పాల్పడుతుంటారు. ముఖ్య కూడళ్ళ వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ఆధారంగా రోడ్డు ప్రమాదాలను నివారించడం సులభతరం అవుతుంది. ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగిన, ఇతర కార్యకలాపాలకు పాల్పడిన వెంటనే పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకునే విధంగా సిసి కెమెరాల దృశ్యాలు సహాయపడుతున్నాయి. మండలకేంద్రంలో సాధ్యమైనంత వరకు చోరీలను అదుపు చేయవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మొబైల్ షాప్‌లో, కిరాణ షాపుల్లో, స్టూడియోలో, హోటల్లు, బట్టలదుకాణాలు, జిరాక్స్ సెంటర్ల వ్యాపారాలు నిర్వహిస్తుంటారు. ఇంతకుముందు చోరీలకు పాల్పడే వ్యక్తులను గుర్తించాలంటే పోలీసులకు సైతం కష్టతరంగా ఉండేది. కానీ ప్రస్తుతం సిసి కెమెరాలు చిత్రీకరించే దృశ్యాలతో చోరీలకు పాల్పడే వ్యక్తులను ఈజీగా గుర్తించే అవకాశం ఉంటుంది. మరిన్ని సిసికెమెరాలు ఏర్పాటు చేస్తాం..నేర ప్రవృత్తిని అరికట్టడం కోసం సిసి కెమెరాలు ఎంతో సహాయపడుతున్నాయి. గతంలో జరిగిన నేరాలతో పోలిస్తే చాలావరకు తగ్గాయి. మున్ముందు సిసి కెమెరాలతో నేరాలు చోరీలు జరగవనే భావిస్తున్నానని సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు. అన్ని గ్రామాలలో దాతల సహకారంతో సిసికెమెరాల నిఘాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సిసి కెమెరాల ఏర్పాటు వల్ల ప్రజల, యువత నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు.

భగీరథ కాలనీవాసుల విహారయాత్ర

విహారయాత్రలో భగీరథ కాలనీవాసులు

షాద్‌నగర్, మార్చి 18, ప్రభాతవార్త:
పట్టణంలోని భగీరథ కాలనీవాసులు పామాపురం రామేశ్వర దేవాలయం, శ్రీరంగపురం రంగనాయకస్వామి దేవాలయం, సింగోటం నృసింహ్మస్వామి దేవాలయం, సోమశిల దేవాలయాలను దర్శించుకొని అర్చన, ప్రత్యేకపూజలు చేసినట్లు కాలనీ అభివృద్ధికమిటీ అధ్యక్షుడు గోద మాధవులుయాదవ్, ప్రధానకార్యదర్శి పాలకొండ సందీప్‌గౌడ్, కోశాధికారి మానపాటి ప్రదీప్‌కుమార్, పి.సుదర్శన్‌గౌడ్, మంగులాల్‌నాయక్, శ్రీశైలం, సోంపూర్, పి.శ్రీనివాస్, రవీందర్, పరంధాములు, సోమేష్, హేమంత్‌కుమార్, రాంమోహన్, మనోహర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, కృష్ణయ్య గౌడ్, దశరథ్, రాజు, బాల మురళీకృష్ణ, వంశీకృష్ణ, లింగారెడ్డి, పాండు నాయక్, చందునాయక్, గోపాల్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి షాట్‌పుట్ క్రీడాకారులకి ప్రోత్సాహకం అందజేత

క్రీడాకారునికి ప్రోత్సాహకం అందజేస్తున్న తిరుపతిరెడ్డి, కంపెనీ యాజమాన్యం

దుద్యాల్, మార్చి 18, ప్రభాతవార్త:
మండలపరిధిలోని హస్నాబాద్ గ్రామానికిచెందిన అల్వాల్ సాయికిరణ్ జాతీయస్థాయి షార్ట్‌పుట్ క్రీడాకారుడిగా గత కొంతకాలం నుండి పలు ఈవెంట్లలో రాణిస్తున్నాడు. ప్రస్తుతం ఆయన సెంట్రల్ గవర్నమెంట్ సహకారంతో గచ్చిబౌలి ఇండోర్‌స్టేడియంలో ప్రత్యేకశిక్షణ పొందుతున్నారు. ఆయన గతంలో రాణించిన విజయాల ం దృష్టిలో పెట్టుకొని నెల్డాక్ పాఠశాల, ఇన్నింగ్స్-2 ఐటి కంపెనీ హైదరాబాద్ వారు క్రీడాకారుడు సాయికిరణ్‌కు రూ.20వేల ప్రోత్సాహం అందించారు. హస్నాబాద్ గ్రామానికి చెందిన ప్రముఖ రాజకీయవేత్త చంద్రశేఖర్‌రెడ్డి ప్రత్యేకచొరవ తీసుకొని ఈప్రోత్సాహకాన్ని కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి చేతులమీదుగా అందించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఐటీ కంపెనీ ప్రతినిధులు లావణ్య, వినీల, సుప్రజ పాల్గొన్నారు.

ఎస్‌సీ వర్గీకరణతోనే ఉద్యోగ నియామకాలు

ఘట్‌కేసర్‌లో దీక్ష చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ఘట్‌కేసర్, మార్చి 18, ప్రభాతవార్త:
ఎస్‌సీ వర్గీకరణ చట్టం అమలు చేయకముందే టిజిపిఎస్‌సి గ్రూప్-1, 2,3 పరీక్షాఫలితాలను, ప్రకటనను నిలిపివేయాలని ఎంఆర్‌పీఎస్ జాతీయనాయకులు సగ్గు శివకుమార్ డిమాండ్‌చేశారు. ఎస్‌సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు ఉద్యోగాల నియామకాలు చేపట్టకూడదని డిమాండ్ చేస్తూ మంగళవారం ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్ ఎదురుగా నిరసనదీక్షలు చేపట్టారు. సిఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో ఇచ్చిన వాగ్దానంమేరకు వర్గీకరణ ప్రకారం ఎస్‌సీలను గ్రూపులుగా విభజించి విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈసందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకులు మొల్గురం నరేందర్, రొడ్డ యాదగిరి, నాగులపల్లి శ్రీనివాస్, కడుపొల్ల మధులు దీక్షలోకూర్చొని నిరసనతెలిపారు. పలువురు ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర, జిల్లానాయకులు వచ్చి దీక్షచేస్తున్న నాయకులకు సంఘీభావం తెలిపారు.

గురుకుల్ అభివృద్ధి కోసం కృషి చేయాలి

ఉత్తరాలు వేస్తున్న రమేశ్

ఘట్‌కేసర్, మార్చి 18, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్ గురుకుల్ విద్యాసంస్థకు పూర్వవైభవం తీసుకురావడానికి మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉత్తరాల ఉద్యమం 42వ రోజులకు చేరింది. మంగళవారం గురుకుల్ పూర్వవిద్యార్థి మామిళ్ల రమేశ్‌యాదవ్ తపాలాకార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రతిపక్షనేత, మంత్రులకు ఉత్తరాలను రాసి స్పీడ్‌పోస్టుద్వారా పంపించారు. గురుకుల్ శిథిలావస్థలో ఉందని తరగతి గదుల కూలిపోయేదశలో ఉన్నాయని, టీచర్లు, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. జనచైతన్య సేవాసమితి ఆధ్వర్యంలో గతంలో తరగతిగదులపై కొత్తరేకులు, రంగులు వేయించారని తెలిపారు. గురుకుల్‌ను అభివృద్ధిచేయాలని పూర్వవిద్యార్థులు, విద్యార్థి సంఘాలు పలుసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదని వాపోయారు. ఈకార్యక్రమంలో కంది ప్రేమ్‌కుమార్, నర్రి కాశయ్య, రాజరాజు, గాజుల వీరేందర్‌యాదవ్, అబ్బాస్‌ఆలీ, ప్రసన్న, శివరాత్రి సురేశ్, ప్రశాంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో బిసి బిల్లు ఆమోదంపై సంబరాలు

-ఎమ్మెల్యే శంకర్‌కు స్వీట్లు తినిపించిన బిసిసేన

షాద్‌నగర్, మార్చి 18, ప్రభాతవార్త:
సర్పంచ్‌నుండి మేయర్‌దాకా విద్య, ఉద్యోగాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో బిసి నాయకుల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. మంగళవారం స్థానికఎమ్మెల్యే శంకర్ బిసిబిల్లుపై ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపేక్రమంలో మీడియాసమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా బిసిసేన నాయకులు ఎమ్మెల్యేకు స్వీట్లు తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య, ఉపాధిరంగాల్లో బిసిలకు రిజర్వేషన్లు పెంచుతూ శాసనసభ ఆమోదంతెలపడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంటరీ మెజార్టీ ఆమోదం తప్పనిసరిగా లభిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్డులో పెడిత